


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 06-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 49 పేజీలు : 8 వెల : 1 రూపాయి

'ఐఎన్ఎస్ అరిహాంత్'తో

# శత్రుసంహారమే



- దేశభద్రత పటిష్టతలో ముందడుగు
- జలాంతర్గామి నిర్మించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు
- అవిశ్రాంత పోరుకు సిద్ధం
- న్యూక్లియర్ బ్లాక్‌మెయిలర్ల ఆటకట్టు
- దేశ ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ: భారత బలగాల అమ్ముల పొదిలోకి 'ఐఎన్ఎస్ అరిహాంత్' (శత్రు సంహారిణి) జలాంతర్గామి వచ్చి చేరింది. దీంతో ఇప్పటికే అణు జలాంతర్గామికి రూప కల్పన చేసి, నిర్మించి, నడపగలిగిన సామర్థ్యం కలిగిన రష్యా, చైనా, ఫ్రాన్స్, ఇంగ్లాడ్ దేశాల సరసన భారత్ చేరింది. తొలిసారి విజయవంతంగా గస్తీ పూర్తి చేసుకుని తిరిగివచ్చిన ఐఎన్ఎస్ అరిహంత్ సిబ్బందితో ప్రధాని మోదీ సోమవారం నాడిక్కడ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, ఐఎన్ఎస్ అరిహాంత్ విజయం దేశ భద్రత పటిష్టతలో మరో పెద్ద ముందడుగని అన్నారు.

'దేశ భద్రత పటిష్టత దిశగా ఐఎన్ఎస్ అరిహాంత్ విజయం మరో పెద్ద ముందడుగు. ఈ సక్సెస్ ద్వారా న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడేవారికి దీటైన సమాధానం ఇవ్వగలిగే స్థాయికి మనం చేరాం' అని మోదీ తరువాయి 2లో..

# తితలీ తుఫాను ప్రజల్లో ఉక్కు సంకల్పం నెలకొల్పింది



- ఉద్దానానికి పూర్వవైభవం తీసుకొస్తాం
- మంత్రులు, అధికారుల పనితీరు అభినందనీయం
- కేంద్రం సహకరించకున్నా సాయమందిస్తున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

శ్రీకాకుళం: తితలీ తుఫాను ఉద్దాన ప్రజల్లో ఉక్కు సంకల్పాన్ని నింపిందని సీఎం చంద్రబాబు చెప్పారు. తితలీ తుఫాను తనకు కొత్త అనుభవాన్ని నేర్పిందని ఆయన తెలిపారు. లోపాలను సరిదిద్దుకొని భవిష్యత్‌లో సమర్థంగా పనిచేస్తామన్నారు. ప్రజలు అధైర్య పడాల్సిన పనిలేదని, ఉద్దానానికి పూర్వవైభవం తీసుకొస్తామని సీఎం హామీ ఇచ్చారు. తితలీ తుఫాను భయకరమైన వాతావరణాన్ని సృష్టించిందని, అధికారుల అప్రమత్తతతో ప్రాణనష్టం తగ్గించగలిగామని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలంటే ఎక్కువగా అధికారులు సహాయ చర్యల్లో పాల్గొన్నారని తెలిపారు. మంత్రులు, అధికారుల పనితీరు అభినందనీయమని చంద్రబాబు కొనియాడారు. దసరా పండుగ తుఫాను బాధితుల మధ్యే గడిపారని తెలిపారు. ప్రజా సమస్యలకంటే తరువాయి 2లో..

భారీబందోబస్తు మధ్య

## శబరిమలకు భక్తులు



వార్త 2వ పేజీలో..

## దేశ భవిష్యత్తు కోసమే కాంగ్రెస్‌తో దోస్తీ

- పార్టీని కలపడంలేదు..
- కేవలం పొత్తు మాత్రమే
- భాజపాకు బుద్ధి చెబుతాం
- సీట్ల సర్దుబాటుపై సరైన నిర్ణయం తీసుకోవాలి
- ఏపీ మంత్రి చినరాజప్ప



సామర్లకోట: దేశభవిష్యత్తు కోసమే తరువాయి 2లో..

# మన్యంలో ఉద్రిక్తం



- ఎదురుకాల్పుల్లో మావోయిస్టుల మృతి
- ఘటనా స్థలిలో భారీగా మందుగుండు స్వాధీనం

మల్కన్‌గిరి : ఒడిశాలో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మల్కన్‌గిరి జిల్లా బెజ్జింగ్‌వాడ, పప్పులూరు అడవుల్లో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలిలో భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం తరువాయి 2లో..

## గీతం అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

వార్త 8వ పేజీలో..

## లోకేశ్ వస్తారా.. అవినీతి నిరూపిస్తాం

జనసేన అధినేత పవన్ కల్యాణ్



పెద్దాపురం: అనుభవజ్ఞుడైన నాయకుడని చంద్రబాబుకు మద్దతిస్తే అంతా అవినీతిమయం చేశారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. పెద్దాపురం మండలం సూరంపాలెంలో రూ.2వేల కోట్ల విలువైన మట్టి తవ్వేశారని మండిపడ్డారు. తెదేపా ప్రభుత్వ అక్రమాలను నిరూపిస్తాం.. వస్తారా లోకేశ్? అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఇంత అవినీతి జరుగుతుంటే తరువాయి 2లో..

## ఉమ్మడి హైకోర్టు విభజనపై సుప్రీం ఉత్తర్వులు

డిసెంబర్ 15నాటికి తాత్కాలిక భవనం పూర్తికావాలి

వార్త 2వ పేజీలో..















# పూర్వవిద్యార్థుల సంఘం సమావేశం

- ముఖ్య అతిథిగా రతన్ టాటా
- ఆహ్వానించిన వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, జిఎంఆర్‌లు



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త టాటా సంస్థల అధినేత రతన్ టాటా హాజరు కానున్నారు. డిసెంబర్ 10వ తేదీన ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే పూర్వవిద్యార్థుల సమావేశానికి రతన్ టాటాను ఆహ్వానించారు. సోమవారం ఉదయం దేశ ఆర్థిక రాజధాని ముంబాయిలో జరిగిన కార్యక్రమంలో రతన్ టాటాను ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, పూర్వవిద్యార్థుల సంఘం చైర్మన్ గ్రంధి మల్లికార్జున రావులు ఆహ్వానించారు. చారిత్రాత్మక విశ్వవిద్యాలయంలో జరగనున్న పూర్వవిద్యార్థుల సమావేశానికి హాజరు కావాలని రతన్ టాటాను సాదరంగా ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన వర్సిటీ ఆహ్వానాన్ని మన్నించి వర్సిటీకి రావడానికి సుముఖత వ్యక్తం చేశారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు సూచనతో వర్సిటీ వీసీ ముంబాయిలో రతన్ టాటాను స్వయంగా ఆహ్వానించారు. వర్సిటీ పూర్వవిద్యార్థుల సమావేశానికి రతన్ టాటా హాజరు కానుండటంతో సమావేశం ప్రత్యేకత పెరిగింది. వర్సిటీ ఆహ్వానంపై రతన్ టాటా ఏయూకు నానున్నారని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు.

## భీమిలి సెంటేనియల్ లైన్స్ క్లబ్

# స్వెటర్లు, గొడుగులు పంపిణీ



భీమునిపట్నం : భీమిలి సెంటేనియల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 50 వేల రూపాయలతో ప్రభుత్వ బిసి వసతిగృహం లో 150 మంది విద్యార్థులకు ముప్పై వేలు విలువ గల స్వెటర్లు ను పంపిణీ చేశారు. అలాగే వివిధ ప్రభుత్వ పాఠశాలలో వున్న గ్రంథా లయాలకు పుస్తకాలు ,భీచ్ వద్ద చిరు వ్యాపారాలు చేసుకునే వారికి గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు సునీత మాట్లాడుతూ చదువుకునే పేద విద్యార్థులకు నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. లైన్స్ డిస్ట్రిక్ట్ 316 గవర్నర్ జె మోహన్ రావు మాట్లాడుతూ సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించే సేవా కార్యక్రమాలను విస్తృత పరచాలని ఆయన అన్నారు. కేవలం ఏడాది కాలంలోనే భీమిలి క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినం దించారు . భీమిలి లైన్స్ సీనియర్ మెంబర్ ఎం.జె.ఎఫ్ కోటా. మల్లిఖార్జున్ రావు మాట్లాడుతూ లయన్స్ సెంటేనియల్ క్లబ్ చేస్తున్న సేవా కార్య క్రమాలకు తోడ్పాటునందించి ముందుకు వస్తున్న వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ రీజనల్ చైర్మన్ కోట మహంతి రాజేశ్వరరావు జోనల్ చైర్మన్ ఉప్పలపా టి ప్రకాష్ భీమిలి సెంటేనియల్ లైన్స్ క్లబ్ నెంబర్లు భాస్కర్ రావు పి.విజయ, కోట పద్మా, సత్తరపు బాబురావు, చాగంటి సుబ్బా రావు, కె ఎస్ ఎన్ మూర్తి, కదిరి జగన్నాథం, న్యాయవాది పార్వ తీశం, బీసీ హాస్టల్ వార్డెన్ కె. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం మణిభూషణ్‌కు సంఘమిత్ర అవార్డు



విశాఖపట్నం : : నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం పౌండేషన్ అధినేత రేగడి మణిభూషణ్ కుమార్‌కి స్థానిక విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విశాఖ మీడియా సర్వీసెస్ దశమ వార్షికోత్సవ సంబరాల్లో భాగంగా జరిగిన సంఘమిత్ర 2018 అవార్డుల బహు కరణ కార్యక్రమం లో బహుముఖ ప్రజ్ఞాశాలి, మూడు సార్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టూరిజం శాఖ అవార్డు గ్రహీత, సాఫ్ట్వేర్ ఇంజనీర్, ప్రముఖ దర్శకుడు, అయిన మణిభూషణ్ గారికి ఆయన విశాఖ పర్యాటక అభివృద్ధి లో గత ఇరవై ఒక్క సంవత్సరాలు చేస్తున్న వారి సేవలను గుర్తించి, టూరిజం నే ఇంటి పేరుగా చేసుకున్న వారి అభ్యుదయ దార్శనికతకు గౌరవిస్తూ, వారికి ఉత్తమ పర్యాటక ప్రోత్సాహకుడు 2018 సంఘమిత్ర అవార్డును కింజరాపు ప్రభాకర్, ఏసీపీ, ట్రాఫిక్, వైజాగ్, వారి చేతుల మీదగా సన్మానించి అందజేసి నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారి సేవలు పలువురు ప్రముఖులు కొనియాడారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

'e' Procurement Sh.Tender Notice No.01/2018-19/EEAKP(WS)/DB-II, Dt:03-11-2018

1 No.of Works :1 No. Supply and Engage of Hire Vehicle to EE(WS), Anakapalle
2 Value of Works (ECV) : Rs.2.10 Lakhs
3. Down Loading Starting Date : 04-11-2018 @ 2.00 PM
4 Down Loading Ending Date : 12-11-2018 @ 3.00 PM
5 Last date of Bid submission : 12-11-2018 @ 4.00 PM
6 Date of Opening of Tender : 12-11-2018 @ 4.01 PM

Note: For any other details required in respect of above tender notice, please contact EE-AKP before applying for tender schedules and visit vsp @ www.apeprocurement.gov.in.

Exe.Engineer-AKP(WS)


# చెత్త తరలింపునకు ట్రైసైకిళ్లు మంజూరు

నాతవరం : మండలంలోని పంచాయతీల్లో చెత్తను తరలించేందుకు 33 ట్రైసైకిళ్లు సిద్ధంగా ఉన్నాయని ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు తెలిపారు. మండలంలో 27 పంచాయతీ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 8 కేంద్రాల నిర్మాణం పూర్తయిందన్నారు. గాంధీనగరం, శృంగవరం, చమ్మచింత, వైబి.అగ్రహారం, పి.జగ్గంపేట, విబి.అగ్రహారం, ఎం.బెన్నవరం పంచాయతీల్లో స్థల సమస్య వల్ల పనులు ప్రారంభించలేదన్నారు. స్థల సమస్యను తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. త్వరలో ఆయా పంచాయతీల్లో కూడా పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మండలానికి మొదటి విడత కింద వచ్చిన ట్రైసైకిళ్లను త్వరలో పంచాయతీలకు పంపిణీ చేస్తొన్నారు. రెండో విడత కింద కూడా ట్రైసైకిళ్లు వస్తాయని ఆయన తెలిపారు.

# లైసెన్సు లేకుండా బాణసంచా విక్రయిస్తే చర్యలు

రోలుగుంట : మండంలోని వ్యాపారులు లైసెన్సులు లేకుండా బాణసంచా విక్రయాలు జరపరాదని ఎస్సై సిహెచ్.హరికృష్ణ హెచ్చరించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. లైసెన్సు కలిగిన వారు మాత్రమే విక్రయాలు జరపాలని, అమ్మకాలు వద్ద ముందస్తుగా నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. లైసెన్సు లేకుండా ఎక్కడ సరుకులు నిల్వ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపారులు తాత్కాలిక లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే క్రాకర్స్ విక్రయాలు జరపాలని సూచించారు.

# నాగేంద్రుని పంచరాత్రి మహోత్సవాలకు సన్నాహాలు

యలమంచిలి రూరల్ : పట్టణంలోని నాగేంద్ర కాలనీలో వేంజేసి ఉన్న నాగేంద్రుని ఆలయంలో పంచరాత్రి మహోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సన్నాహాలు చేస్తోంది. దీపావళి నుంచి నాగులచవితి వరకూ సాగే పంచరాత్రి మహోత్సవాలతో నిత్యం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నాగులచవితి రోజున వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భారీ అన్నసమారాధన నిర్వహిస్తారు. 30 ఏళ్లుగా ఈ ఆలయంలో పంచరాత్రుల మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. నాగుల చవితి రోజున ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలిస్తారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తుల రద్దీని పురస్కరించుకొని నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు

# తెలుగుజాతి ఆత్మగౌరవం కాపాడటమే చంద్రబాబు ధ్యేయం

## అయ్యన్నను విమర్శించే హక్కు గణేష్‌కు, యర్రాపాత్రుడుకు లేదు



నర్సీపట్నం : తెలుగుజాతి ఆత్మ గౌరవం కాపాడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, నాతవరం జెడ్పీటీసీ కరక సత్యనారాయణ అన్నారు. సోమవారం మార్కెట్ యార్డులో విలేకర్లతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌కే ఎక్కువ అన్యాయం జరిగిందన్నారు. ఆఖరికి జీవనాడి అయిన పోలవరాన్ని కూడా ఆపివేయ డానికి కేంద్రం నిర్ణయించు కుందన్నారు.ఈ తరుణంలో తక్కువ ఎంపిలు ఉన్నా కూడా దేశంలో బిజెపికి ఎదురు నిలబడిన వ్యక్తి చంద్రబాబునాయుడు అన్నారు. దేశంలో ఉన్న మోదీ వ్యతిరేక ఉన్నాయో వాటి అన్నింటికి ఒక తాటిపైకి తీసుకువచ్చి ఒక శక్తిగా మార్చి తెలుగుజాతి ఆత్మగౌరవం తీసుకురా వడమే ధ్యేయమన్నారు. దీని కోసమే రాహుల్‌గాంధీని కలిశారు తప్పా మరే ఉద్దేశ్యం లేదన్నారు. కానీ కొంత మంది నాయకులు కేసుల నుండి కాపాడుకోవడానికే కలుస్తున్నా రన్నారు. చీకటిలో లాలూచి పడిన వీరు బ్లేడులు, కత్తుల గురించి మాట్లాడు తున్నారా అని ప్రశ్నించారు.ఎంతో మంది యువకులను కేసుల్లో ఇరికించి ఇతను లబ్ధి కోసం యువకుల బతుకులను నాశనం చేశారని, స్వార్థమునకు చేసిన ఉద్యమాలలో ఎవరైనా చనిపోతే గానీ ఉద్యమం ఆపలేదన్నారు. అలాంటి వ్యక్తులు బ్లేడులు, కత్తుల కోసం మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇతని అనుచరులు ఒక మనిషిని చంపి ఏలేరు కాలువలో పడేసి ఆ కుటుంబాన్ని విధినపడేశా రన్నారు. మంత్రి అయ్యన్నను విమర్శించే స్థాయి గణేష్, యర్రాపాత్రుడుకు ఏ మాత్రం లేదన్నారు. ఇప్పటికైనా అయ్యన్నను విమర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం, నాతవరం ఎంపిపిలు సుకల రమణమ్మ, శింగంపల్లి సన్యాసిదేముడు, నర్సీ పట్నం, మాకవరపాలెం టీడీపీ మండల పార్టీ అద్యక్షులు లాలం శ్రీరంగస్వామి, రుత్తల శేషుకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, మున్సిపాలిటీ టీడీపీ సెక్రటరీ గవిరెడ్డి వెంకటరమణ, మాకవరపాలెం వైస్ ఎంపిపి ఒబ్బలరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

# ఏం.జి.ఎన్.ఆర్.జి.ఎస్. మేట్‌పై తగు చర్య తీసుకోవాలి

అనంతగిరి : మండలంలోగల పినకోట గ్రామ పంచాయతీ లో గల చింతపాక గ్రామస్తులు గత మార్చి, ఏప్రెల్, మే మాసములలో పనిచేసిన కాలమునకు వేతనం వారి వారి బ్యాంకు ఖాతాలనందు జమచేయక పోవుటపై సంభం దిత బ్రాంచి పోస్టు మాస్టర్ వారిని సంప్రదించగా సదరు పనిచేసిన కాలమునకు వేతనం మొత్తం రూ. 30,000/-లు మంజూరుకాబనదినని మీ గ్రూప్ మొత్తం ఎందుకు రావడం, మీ పంచాయతీ మేట్ను సంప్రదించండి అని చెప్పగా, సంభందిత మేట్స్ ను అడుగగా మీకు మొత్తం వేతనం మంజూరు కాలేదని, నేను ఇవ్వనని, మీకు దిక్కున్నవారితో చెప్పుకోండని అసభ్య పదజాలములతో దూసిస్తున్నందున, సదరు వ్యవహారము పైన మరియు సంబందిత బ్రాంచి పోస్ట్ మాస్టర్ మరియు ఏం.జి.ఎన్.ఆర్.జి.ఎస్. మేట్ పైన తగు చర్య తీసుకోనవలెనని నదిగా అనంతగిరి మండలప్రజాపరిషత్ అధ్యక్షురాలు గుజ్జెల పైడతల్లి కు విశాఖపట్నం జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు కు చింతపాక గ్రామ లబ్దిదారులు కన్నయ్య దొర మరియు కందులరాము మరియు,చింతపాక గ్రామస్తులు ఫిర్యాదు చేసియున్నారు.

## సోమినాయుడుపాలెంలో

# అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన



పరవాడ:మండలములోని రావాడ పంచాయితీ సోమి నాయుడు పాలెంలో ఎమ్ జిఎన్ అర్ ఇజియస్ పది లక్షలు నిదులు అంగన్ వాడ భవనము నిర్మాణాలు నిమి త్తము మంజూరుఅయ్యాయి. సోమవారము తెలుగుయువత జిల్లా అర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపుచిన్నా చేతులు మీదగా శంకుస్థాపనచేసారు. అనంతరము అయన మాట్లడుతూ గ్రామాలు అబివృద్ది తెలుగుదేశము పార్థితోనేసాద్య పడుతుందని ఈసందర్భంగా అయనఅన్నారు.ఈ అంగన్ వాడీ భవనానికి నిధులు మంజూరుచేసినందుకు స్థానికశాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తికి కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ కార్య క్రమంలో వార్డుమెంబర్ కూండ్రపు అప్పల నాయుడు, సిరపురుపు అక్కు నాయుడు, చుక్క సన్యాశిరావు, మహిళలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# 'ఐఎన్ఎస్ అరిహంత్'తో శతృసంహారమే

ప్రకటించారు. ఐఎన్ అరిహంత్ విజయంతో ఈ దీపావళి మరింత ప్రత్యేకతను సాధించుకుందని అన్నారు. వ్యూహాత్మక న్యూక్లియర్ సబ్‌మెరైన్ డిజైన్, నిర్మాణం, పరీక్షను సమర్థవంతంగా నిర్వహించి ఇండియాను సొంత అణు జలాంతర్గాములున్న దేశాల స్థాయికి నిలిపిన సిబ్బందికి, ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరినీ ధన్యవాదాలని అన్నారు. దీపావళి పండుగతో ఐఎన్ఎస్ అరిహంత్‌ను మోదీ పోలుస్తూ, భయం, చీకటిని పారద్రోలేది దీపమైతే, భయరహిత దేశాన్ని ఐఎన్ఎస్ అరిహంత్ తీసుకువచ్చిందని ప్రధాని ప్రశంసించారు. 'శక్తిమాన్ భారత్'ను దేశ ప్రజలు కోరుకుంటున్నారని, ఈ మార్గంలో ఎదురయ్యే సవాళ్లపై అవిశ్రాంత పోరుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. భారతదేశ పటిష్టత వల్ల కోట్లాది మంది ప్రజల ఆశలు నెరవేరుతాయని, అంతర్జాతీయ శాంతి, సుస్థిరత పాదుకొలపడంలో భారత కీలకంగా నిలుస్తుందని అన్నారు. దేశ శత్రువులకు ఐఎన్ఎస్ అరిహంత్ విజయం ఒక సవాల్ అని మోదీ పేర్కొన్నారు.

# తితలీ తుఫాను ప్రజల్లో ఉక్కు సంకల్పం నెలకొల్పింది

పండుగలు ప్రభుత్వానికి ఎక్కువ కాదు. సరైన సమయంలో సాయం అందజేస్తేనే ప్రజలకు ప్రయోజనం. తితలీ తుఫానుతో నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేస్తాం. హెక్టారుకు రూ.40వేల సాయం చేస్తున్నాం. కేంద్రం సహకరించక పోయినా తుపాను బాధితులకు న్యాయం చేశాం. తప్పుడు సమాచారంతో పరి హారం కాజేయాలని చూస్తే ఖబడ్దార్. ప్రభుత్వాన్ని మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు. ఉద్దానం ప్రాంతంలో శాశ్వత గృహాలు కట్టిస్తాం. కోడి కత్తి వ్యవహారంలో ఢిల్లీలో నానా హడావుడి చేశారు. తితలీ బాధి తుల సాయం కావాలని ఢిల్లీ నేతలను ఒక్క మాట అడగరు. కేంద్రానికి మానవత్వం లేదు, తుపాను బాధితులకు ఒక్క రూ పాయి ఇవ్వలేదు. కష్టాల్లో ఉండాల్సిన ప్రజలను చూడాల్సిన బాధ్యత కేంద్రానికి లేదా? కేంద్ర ప్రభుత్వ తీరును దేశవ్యాప్తంగా తిరిగి ఎండగడతాం అని చంద్రబాబు హెచ్చరించారు.

# దేశ భవిష్యత్తు కోసమే కాంగ్రెస్‌తో దోస్తీ

కాంగ్రెస్‌తో దోస్తీ చేశారని ఏపీ మంత్రి చినరాజప్ప పేర్కన్నారు. సామర్లకోటలో ఆయన విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. భాజపాకు తగిన బుద్ధిచెప్పడానికే 16 ప్రాంతీయ పార్టీలు ఏకమవుతున్నాయన్నారు. పీవీ హయాంలో దేశ సంక్షేమం కోసమే తెదేపా మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. గతంలో ఎన్టీఆర్ కూడా పీవీ నరసింహారావుకు మద్దతు పలికారన్నారు. ఏపీలో కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఆ విషయమై చంద్రబాబు తుదినిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కాంగ్రెస్ ముందుకొచ్చిందన్నారు. ప్రత్యేక హోదాతోపాటు ఏదికావాలన్నా ఇచ్చేందుకు ముందుకొచ్చిందన్నారు. జాతీయ స్థాయిలో బలమైన ప్రతిపక్షం ఉండాలనే కాంగ్రెస్‌తో కలిసినట్లు తెలిపారు. తాము పార్టీని కలపడంలేదని.. కేవలం పొత్తు పెట్టుకొంటున్నామని మాత్రమే వెల్లడించారు.

# మన్యంలో ఉద్రిక్తం..

చేసుకున్నారు. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను మల్కన్‌గిరి జిల్లా కేంద్రానికి తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. పప్పులూరు అడవుల్లో మావోయిస్టులు క్యాంపు ఏర్పాటుచేసుకున్నారన్న సమాచారం మేరకు భద్రతా బలగాలు ఆదివారం నుంచి కూంబింగ్ చేపట్టాయి. సోమవారం ఉదయం మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పు లు చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు.

## లోకేశ్ వస్తారా.. అవినీతి నిరూపిస్తాం

జగన్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. పాదయాత్రలో తలపై నిమరడం, బుగ్గలురుద్దడం కాదు.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీయరా? అని నిలదీశారు. తూర్పుగోదావరి జిల్లాలోని పెద్దాపురంలో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో తన నేపథ్యం చాలా సాధారణమైందని, ఒక్క పిలుపుతో రాజమహేంద్రవరంలో 10 లక్షల మంది కవాతులో పాల్గొన్నారని గుర్తు చేశారు. తూర్పుగోదావరి జిల్లా ప్రజల అభిమానం మరువలేనిదని, ఏమిచ్చి మీ రుణం తీర్చుకోగలను అని అన్నారు. తన జీవితమంతా ప్రజల కోసమేనని చెప్పారు. రాజకీయాల్లోకి రావడం సామాన్య విషయం కాదని, ఒకసారి దెబ్బతిని ఉన్నామని .. అయినా తన వెనకాల ప్రజలు ఉన్నారనే ధైర్యంతోనే పార్టీ పెట్టినట్టు వివరించారు. మనకు ఉన్న గాంధీలు ప్రస్తుతం జగన్, చంద్రబాబు, లోకేశ్‌లేనని ఎద్దేవా చేశారు. కేసులున్న జగన్ సీఎం అయితే రాష్ట్రానికి మేలు జరగదనే గతంలో చంద్రబాబుకు మద్దతిచ్చినట్టు చెప్పారు. సొంత అన్నయ్యను ప్రజల కోసమే వదులుకున్నానన్నారు. తనకు కన్పించే దేవుళ్లు రైతులు, సైనికులు, పారిశుద్ధ్య కార్మికులేనన్నారు. ఇంత అవినీతిమయమైన ప్రతిపక్షం, అవినీతిమయమైన అధికార పక్షం రాష్ట్రానికి ఎందుకు? అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఉమ్మడి హైకోర్టు విభజనపై

# సుప్రీం ఉత్తర్వులు

### డిసెంబర్ 15నాటికి తాత్కాలిక భవనం పూర్తికావాలి

దిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ఉమ్మడి హైకోర్టు విభజనపై సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సర్వోన్నత న్యాయస్థానం సంతృప్తి వ్యక్తం చేసింది. హైకోర్టు తాత్కాలిక భవన నిర్మాణం డిసెంబర్ 15 నాటికి పూర్తవుతుందని ఏపీ ప్రభుత్వం చెప్పినట్లు కోర్టు తెలిపింది.

ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై హైకోర్టు న్యాయమూర్తులు కూడా సంతృప్తి చెందారని, జనవరి 1న కొత్త రాజధానిలో హైకోర్టు ప్రారంభమవుతుందని ఆశిస్తున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది. అతిత్వరలో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హైకోర్టు కార్యకలాపాలు కొనసాగిస్తాయని అత్యున్నత న్యాయస్థానం ఆశాభావం వ్యక్తం చేసింది.

అమరావతిలో జస్టిస్ సిటీ నిర్మాణం కొనసాగుతున్నందున జడ్జిల నివాసం అద్దె భవనాల్లో ఏర్పాటు చేయాల్సిందిగా ఏపీ ప్రభుత్వానికి సూచించింది.

మౌలిక సదుపాయాల కల్పన పూర్తయ్యాక హైకోర్టు విభజన పూర్తిస్థాయిలో జరుగుతుందని సుప్రీంకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# భారీబందోబస్తు మధ్య శబరిమలకు భక్తులు

శబరిమల: శబరిమల ఆలయం సోమవారం తెరుచుకోనున్న నేపథ్యంలో ఆలయంతో పాటు శబరిమల పరిసర ప్రాంతాల్లో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. చిత్తిర పూజ సందర్భంగా.. అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో దర్శనం కోసం వచ్చారు. సాయంత్రం 5 గంటలకు అయ్యప్ప ఆలయ ద్వారాలు తెరుచుకోనున్నాయి. దీంతో భక్తులు నీలక్కల్ బేస్ క్యాంప్ నుంచి ఆలయానికి కాలినడకన వెళ్తున్నారు. దాదాపు 2300 మంది భద్రతా సిబ్బంది, 20 మంది కమెండోలు, 100 మంది మహిళా సిబ్బంది శబరిమల పరిసరాల్లో విధులు నిర్విర్తిస్తున్నారు. మంగళవారం రాత్రి 10 గంటలకు గుడి మూతపడనుంది.

గత నెలలో మాస పూజ కోసం ఆలయం తెరుచుకున్నప్పుడు కొందరు మహిళలు వచ్చేందుకు ప్రయత్నించడంతో శబరిమల రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. మహిళల రాకను నిరసిస్తూ హిందూ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేశాయి. దీంతో ఈసారి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

పంబ, నీలక్కల్, ఎలవుంకల్, సన్నిధానం పరిసరాల్లో 72 గంటల పాటు 144సెక్షన్ విధించారు. మహిళా భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని మంత్రి వెల్లడించారు.. కాగా ఇప్పటివరకూ 50ఏళ్ల లోపు మహిళలెవరూ భద్రత కోసం సంప్రదించలేదని పోలీసులు వెల్లడించారు.

# అనుమతి లేని బాణసంచా అమ్మకాలపై చర్యలు

రావికమతం : అనుమతి లేకుండా బాణసంచా తయారీ, అమ్మకాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కొత్తకోట ఎస్సై శేఖరం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇంత వరకూ మేజర్ పంచాయతీలో ఒకరికి మాత్రమే దీపావళి సామగ్రి అమ్మకాలు చేసేందుకు ఉన్నతాధికారుల నుంచి అనుమతి లభించిందన్నారు. మిగిలిన వారు అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవన్నారు. మందుగుండు సామగ్రి నివాస ప్రాంతాలకు దూరంగా అమ్మకాలు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా వినియోగదారులు, వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

## యుజిడిని అన్ని గృహాలకు అనుసంధానించండి

- 23, 21 వార్డుల సందర్శన
- చాకలి పేట ధోభీ ఖానాను మరమ్మతు చేయండి
- కొత్త సాలిపేట డ్రెయిన్‌ను సక్రమంగా నిర్వహించండి
- ఓపెన్ పోగులు లేకుండా పారిశుధ్యం నిర్వహించండి
- ఇ.ఇ, ఏ.ఇ లకు ఛార్జి మెమోలు జారీ చేయండి.. వివరణ కోరండి
- శానిటరీ మేస్త్రికి వారం రోజుల జీతం నిలుపుదల
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: యుజిడిని అన్ని గృహాలకు అనుసంధానించడం ద్వారా పరిశుభ్రతకు దోహద పడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్రపర్యటనలో 23వ వార్డును సందర్శించి హాజరు, బయోమెట్రిక్‌ను పరిశీలించారు. అనంతరం 21వ వార్డు రజకవీధి, మందావారి వీధి, సాలిపేట, కొత్తసాలిపేట, వార్డు బాయ్స్ కాలనీ లను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు యుజిడి పొంగుతోందని, దుర్వాసన భరించలేకపోతున్నట్లు ఫిర్యాదు చేశారు. పరిశీలించిన కమిషనర్ యుజిడిని కాలువలలోకి వదిలివేస్తున్నందున సమస్యగా గుర్తించారు. ఎందుకు ప్రత్యామ్నాయ యుజిడి కాలువ ఏర్పాటు చేయలేదని ఇ.ఇ రాంమ్మోహన్‌ను ప్రశ్నించారు. సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త సాలిపేట డ్రెయిన్‌ను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఖాళీస్థలంలో మొక్కలు, చెత్త పేరుకుపోయి ఉండటంతో స్థల యజమానితో) మాట్లాడి శనివారంలోగా పరిశుభ్రం చేయకపోతే స్థలంలో జివియంసి బోర్డు ప్రదర్శిస్తామని హెచ్చరించారు. ప్రజారోగ్యం దృష్ట్యా ప్రతి ఒక్కరు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అభిలషించారు. అదేవిధంగా ఓపెన్ పోగులు లేకుండా పారిశుధ్యం నిర్వహించాలని ఆదేశించారు. కె.జి.హెచ్ గేట్ నుండి వార్డ్ బాయ్స్ కాలని, సాలిపేట వరకు డ్రెయిన్స్ శుభ్రపరచి చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రపరచాలని కోరారు.

యుజిడి ఇ.ఇ, డి.ఇ, ఏ.ఇ లకు చార్జి మెమో జారీ చేయాలని ఆదేశించారు. వాటర్ సప్లయ్ ఇ.ఇ, ఏ.ఇలకు మెమో జారీ చేయాలని, వార్డు మేస్త్రీకి వారం రోజుల జీతం కట్ చేయాలని ఆదేశించారు. అనంతరం వార్డు బాయ్స్ కాలనీ టాయిలెట్లను పరిశీలించి నీటిసరఫరా పునరుద్దరించాలని పేర్కొన్నారు. వార్డును పరిశుభ్రపరచి స్వచ్ఛతప్రతిబింబించేలా చూడాలని ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్‌ను ఆదేశించారు.

పర్యటనలో మూడవజోన్ ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, ఇ.ఇ గణేష్‌కుమార్, కేశవరెడ్డి, రాంమ్మోహన్, ఏసిపి సత్యనారాయణ, ఏ.ఇలు కుమార్‌రాజు, స్రవంతి, యస్.ఐ రెడ్డి, నగేష్ జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవరత్నాలతోనే నవశకం



కంచరపాలెం: ఇంటింటికీ నవరత్నాలు హామీలు ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 38వ వార్డు న్యూ బర్మా కోలని, అజయ్ కలాం నగర్ ఏరియాలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పర్యటించారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు అధ్యక్షుడు బొడ్డు. ఎర్రు నాయుడు, బర్కత్ ఆలి, నేదిమొలి రవి కుమార్ , రాయుడు శ్రీను, కె. చిన్నా, సిద్ధార్థ్ రాజు , ఎస్.స్వామి, సబ్బవరపు శ్రీను , వైభవ్ శివ ,ఎస్.చంద్రశేఖర్ , వి.అప్పలనాయుడు, డిల్లీ రావు, బి.సరస్వతమ్మ, శకుంతల తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

**వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తరనియోజక వర్గ సమన్వయకర్త శ్రీ కె.కె.రాజు ఆధ్వర్యంలో రావాలి జగన్-కావాలి జగన్ కార్యక్రమంలో 37 పోలింగ్ బూత్‌లో జరిగింది. ఈ సందర్భముగా కొందరు తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు సుమారు 30 మంది యువకులు ఆయన సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. ఈ సందర్భాముగా వారికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.





రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన హత్య యత్నం కేసును 3వ పార్టీతో విచారణ జరపాలని కోరుతూ 48 గంటల నిరాహార దీక్షలో జి.వి.ఎం.సి ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద పాల్గొన్న రాష్ట్ర ఎస్.సి విభాగం సంయుక్త కార్యదర్శి టి శరత్ చంద్ర మరియు తుళ్ళి చంద్ర శేఖర్ , విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, లీగల్ సెల్ ప్రతినిధులు మహిళా నాయకులు శ్రీదేవి వర్మ, జ్యోతి, యూత్ వింగ్ ఆళ్ల గణేష్, రాష్ట్ర వైస్సార్సీపీ సీనియర్ నాయకడు పోతల ప్రసాద్ తదితరులు.

## రామాలయానికి రూ.46లక్షలు మంజూరు

మాకవరపాలెం: లచ్చన్నపాలెంలో రామాలయం నిర్మాణానికి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు రూ.46లక్షలు మంజూరు చేయించారని ఆ పార్టీ నాయకులు పోతల అప్పలనాయుడు తెలిపారు. దేవాలయం నిర్మాణానికి వచ్చిన నిధుల వివరాలను ప్రజలకు వివరించారు. దేవాదాయశాఖ నుంచి రూ.32లక్షలు మంజూరు కాగా గ్రామస్థుల భాగస్వామ్యం కింద రూ.8లక్షలు అందించామన్నారు. ఆలయం ముందు మండలం నిర్మాణం కోసం మంత్రి అదనంగా రూ.6లక్షలు ఇచ్చామన్నారు.

## కొత్తగా 126 రేషన్ కార్డులు మంజూరు

గొలుగొండ : మండలానికి కొత్తగా 126 రేషన్ కార్డులు మంజూరైనట్లు తహశీల్దార్ పి.అంబేద్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గతంలో దరఖాస్తు చేసినవారిలో అర్హులను గుర్తించి కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిని ఆయా డీలర్ల ద్వారా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే డీలర్లకు పంపినట్లు వివరించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్‌ను పునరుద్ధరించాలి

- పెండింగ్ అంశాలను పరిష్కరించాలి
- శాఖల వారీగా పెంపునకు అధికారులు కృషిచేయాలి
- సంబంధిత శాఖల ఇంజనీర్లు మండల టీమ్‌లకు గైడ్ చేయాలి
- అసంపూర్తి భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి
- పెండింగ్ యూనిట్లకు బ్యాంకులు రుణాలు మంజూరుచేయాలి
- ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలి
- విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం : విద్యుత్ బకాయిలు చెల్లించలేదని, విద్యుత్ సరఫరాను నిలుపుదల చేసిన అంగన్‌వాడీ భవనాలు అన్నింటికీ వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌ను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ బకాయిల చెల్లించలేదని, అంగన్‌వాడీ భవనాల విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం సరికాదన్నారు. విద్యుత్ సరఫరా లేక అంగన్‌వాడీ పిల్లలు, బాలంతలు పలు సమస్యలు ఎదుర్కోవడమే కాకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు.

విద్యుత్ బకాయిల సమస్యలు తీవ్ర రూపం దాల్చేలా అలక్ష్య వైఖరిని ఎందుకు ప్రదర్శించారని స్త్రీ, శిశు సంక్షేమ, విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ నిలదీశారు. విద్యుత్ బకాయిల వివరాలను తనకు నివేదిస్తే బకాయిల చెల్లింపునకు వెంటనే తగు చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.

***28న కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష***

జిల్లాకు సంబంధించిన సమీక్షలతో ఈ నెల 28న నిర్వహించనున్న సీఎం సమీక్షా సమావేశానికి సంబంధిత అధికారులు సమస్యలను పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొన్ని ముఖ్య ప్రైవేట్ కళాశాలలో వెనుకబడిన తరగతుల విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు పూర్తిగా అందే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల పని తీరు మెరుగుపర్చుకునేందుకు అధికారులు తీవ్ర కృషి చేయాలని ఆదేశించారు.

***కన్వర్జన్సు పనుల్లో మండల టీమ్‌లను గైడ్ చేయాలి***

గ్రామాల్లో నిర్వహించే ఉపాధి హామీ కన్వర్జన్సు పనులను వేగవంతం చేయాలని మండల టీమ్‌లకు గైడ్ చేస్తూ పనులు సకాలంలో పూర్తి జరిగేటట్టు సహకరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల ప్రోగ్రెస్ గమనించాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాలను త్వరగా పూర్తిచేసి ఐసిడిఎస్ అధికారులకు అప్పగించాలని ఆదేశించారు.

***12న యూనిట్ల మెగా గ్రౌండింగ్ మేళా***

అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించిన యూనిట్ల గ్రౌండింగ్ మేళా ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్నామని బ్యాంకుల వారీగా వారికి కేటాయించిన రుణ మేళాలు మంజూరు చేయాలని, బ్యాంకు మేనేజర్లతో సంప్రదించాలని అన్నారు. యూనిట్ల మంజూరీలో బ్యాంకుల నుండి ఏ సమస్యలెదురైనా సంబంధిత శాఖల అధికారులను సంప్రదించి అనంతరం కలెక్టర్‌కు సూచించాలన్నారు.

***ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత***

ప్రజా సమస్యల పరిష్కారానికి మండల స్థాయి అధికారులు కూడా ప్రాధాన్యతనివ్వాలని, ప్రత్యేకించి సోమవారం ఎటువంటి సమావేశాలు నిర్వహించకుండా మీ కోసం కార్యక్రమంపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. గురు, శుక్రవారాల్లో నిర్వహించే గ్రామదర్శిని కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. సోమ, గురు, శుక్రవారాల్లో అధికారులంవ మండలాలు, గ్రామాల్లో కలియతిరిగి సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కేంద్రాలకు ఎవరినీ పిలవవద్దని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ జి. సృజన, జిల్లా రెవెన్యూ అధికారి సి. చంద్రశేఖర రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డి.వి. రమణ మూర్తి తదితరులతో పాటు అన్ని శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## రూ.47లక్షలతో అభివృద్ధి పనులు

గొలుగొండ : చీడిగుమ్మల పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు రూ.47లక్షలు మంజూరు చేసినట్లు ఎంపిపి సుర్ల లక్ష్మినారాయణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పురాతన రామాలయం పునరుద్దరణకు దేవాదాయశాఖ నుంచి రూ.32లక్షలు విడుదల చేయించినట్లు చెప్పారు. శివారు గ్రామాలకు చెందిన రైతులు చేనుపాకల వద్దకు తారురోడ్డు నిర్మించేందుకు రూ.12లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు.

వారం పది రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. తమ గ్రామాల అభివృద్ధికి మంత్రి అందిస్తున్న సేవలకు గ్రామస్థులు, ఎంపిపి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రన్న పెళ్లికానుక

భీమునిపట్నం : భీమిలి డివిజన్ 19వ వార్డులో వివాహం చేసుకుంటున్న పితాని లావణ్య - నురుకుర్తి వీర వెంకట ప్రతాప్ దంపతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం నుండి పెళ్లికుమార్తె వివాహ సమయంలో ఆర్థికంగా సహకారం అందించాలనే సంకల్పంతో చంద్రన్న పెళ్లికానుక క్రింద 35,000 లు సంబంధించిన బాండును భీమిలి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంటా నూకరాజు పంపిణి చేశారు.అలాగే 24, వవార్డు మామిడి పాలెం లో ఎస్సీ వర్గానికి చెందిన నూతన వధూవరులు కోడూరి పావని ఫల్గుణ, తెలుగు దాలిరాజు లకు చంద్రన్న పెళ్ళి కానుక రూ. 40వేలు బాండ్ ను భీమిలి యుసీడీ అధికారి బి.శ్రీనివాసరావు, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు అందించారు.


## డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్

రక్షణ మంత్రిత్వ శాఖ

ఉద్యోగార్థులు మరియు ఉద్యోగాలు కల్పించే వారికి ఒకే వేదిక వద్దకు తెస్తుంది

**డిజిఆర్ ఎక్స్-సర్వీస్‌మెన్ ఎంప్లాయిమెంట్ సెమినార్ చెన్నై**

ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు ఉద్యోగాల్లో రెండవ ఇన్నింగ్స్‌కు అవకాశం కల్పిస్తుంది

14 నవంబరు 2018 కన్వెన్షన్ సెంటర్, ట్రేడ్ సెంటర్ కాంప్లెక్స్, నందంబక్కం, చెన్నై - 600 089

ఆసక్తిగల ఎక్స్-సర్వీస్‌మెన్ / పదవీ విరమణ కాబడిన భారత పదాతి, నావికా & వైమానిక దళముల వ్యక్తులు మరియు కంపెనీల ప్రతినిధులు డిజిఆర్ వెబ్‌సైట్ http://www.dgrinda.com లేదా http://www.triviz.com ను రిజిస్ట్రేషన్ కొరకు దర్శించగలరు.

వేదిక వద్ద కూడా రిజిస్ట్రేషన్‌కు అవకాశం కలదు.

- **కావల్సిన డాక్యుమెంట్లు** : ఇఎస్ఎంలు ఇఎస్ఎం ఐ కార్డ్ & ఫోటోతో పాటు ఇటీవల సివి/బయోడేటా ఐదు కాపీలు
- **ఇఎస్ఎం కొరకు డ్రెస్** : షర్ట్ మరియు ట్రౌజర్లు
- ముందు వచ్చిన వారు ముందు ప్రాతిపదికన ప్రవేశము

**ఇఎస్ఎం ఉద్యోగార్థులకు ప్రయోజనములు**

బహుళ ఉద్యోగ అవకాశములకు ఎటువంటి ఖర్చులు ఉండవు

అవాంతరములు లేని నియామక ప్రక్రియ

ఉత్తమ పిఎస్‌యులు / కార్పొరేటు సంస్థల రిక్రూటర్లతో సంభాషణ

davp 10401/11/0008/1819

మరిన్ని సందేహాలు & సహకారాలు కొరకు సంప్రదించండి

జాయింట్ డైరెక్టర్ (ఎస్ఇ & సిఐ)

డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్

పశ్చిమ బ్లాక్-4, ఆర్.కె.పురం, న్యూఢిల్లీ - 66

ఈమెయిల్ : seopadgr@desw.gov.in టెలిఫోన్ : + 91 11 261 74531

వెబ్‌సైట్ : http://www.dgrinda.com | http://www.triviz.com


## అప్పన్న ఆలయంలో నరకచతుర్దశి దీపావళి ఉత్సవములు



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలోనేడు నరకచతుర్దశి సంధర్భంగా రాత్రి ఆరాధన అనంతరం రాత్రి 8 :30 గం లకు నరకాసురవధ ఉత్సవం నిర్వహించనున్నారు.

అనంతరం సింహగిరిపై గ్రామ తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు దీపావళి అమావాశ్యనాడు స్వాతీ హోమం నిర్వహించనున్నారు సాయంత్రం 6 గం లకు దర్శనములు నిలుపుదలచేసి రాత్రి ఆరాధన కార్యక్రమము చేసి కవాటు బంధనం నిర్వహించనున్నారు అని కనుక భక్తులకు దీపావళి నాడు సాయంత్రం 6 తరువాత భక్తులకు దర్శనములు లభించవని దేవస్థానం అధికారులు తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఆర్బీఐ సాంప్రదాయ పోకలు వదలాలి

ఆర్బీఐ స్వయంప్రతిపత్తిని హరించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి, రిజర్వుబ్యాంకుకు మధ్య తలెత్తిన వివాదం ముదిరి రచ్చకెక్కడం అవాంఛనీయం. ప్రధాని మోదీకి, ఆ బ్యాంకు ఉన్నతాధికారులకు మధ్య చెలరేగిన వివాదాన్ని గమనించిన కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ నేత చిదంబరం రచ్చకెక్కకుండా, చర్చించుకోవలసిందిగా హితవు చెప్పవలసి వచ్చింది. ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్‌పై ఒత్తిడి పెరుగుతున్నదని, ఆయన రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నారని వార్తలు గుప్పుమంటున్న తరుణంలో ఆర్బీఐ డిప్యూటీ డైరెక్టర్ విరాల్ ఆచార్య కేంద్ర ప్రభుత్వానికి చేసిన హెచ్చరిక తీవ్రస్థాయిలో ఉన్నది. ప్రభుత్వాలు కేంద్రీయ బ్యాంకుల స్వతంత్రతను గౌరవించకపోతే, ఫైనాన్షియల్ మార్కెట్ల ప్రకోపానికి గురికావలిసి వస్తుందని, ఆర్థిక పరిస్థితి భగ్గుమంటుందని, నియంత్రణ సంస్థలను తొక్కిపెట్టినందుకు విచారించే రోజు వస్తుందని విరాల్ ఆచార్య ఇటీవల ఒక ప్రసంగంలో హెచ్చరించారు. ఆర్బీఐని బలహీనపరిస్తే దేశం అర్జెంటీనా మాదిరిగా మారుతుందని కూడా ఆందోళన వ్యక్తపరిచారు. ఈ హెచ్చరిక పట్ల కేంద్రం కూడా వెంటనే స్పందించింది. నియంత్రణ సంస్థలు (ఆర్బీఐ) సంప్రదాయ పోకడలు వదిలి సంబంధిత పక్షాలన్నిటినీ సంప్రదించాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ వ్యాఖ్యానించారు. బ్యాంకుల మొండి బకాయిల బాధ్యతను ఆర్బీఐ మీదికి నెట్టి బదనాం చేసే ప్రయత్నం కూడా సాగుతున్న ది. కానీ మన దేశంలో పబ్లిక్‌రంగ బ్యాంకులు రాజకీయ ఒత్తిళ్ళ మేర పనిచేస్తాయనేది తెలిసిం దే. ఏదో ఒక కారణం చూపి ఆర్బీఐని పూర్తి చెప్పుచేతల్లో పెట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే అభిప్రాయం ఇప్పటికే ఏర్పడ్డది.కేంద్ర ప్రభుత్వానికి, ఆర్బీఐకి మధ్య విభేదాలకు అనేక కారణాలు చెబుతున్నారు. ఆర్బీఐ దగ్గర ఉన్న భారీ నగదు నిలువలను ప్రభుత్వం తరలించుకోవాలని చూస్తున్నదనేది ప్రధాన ఆరోపణ. క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు వ్యవస్థ కుప్పకూలకుండా కాపాడటానికి ఆర్బీఐ దగ్గరి వ్యూహాత్మక నిలువలు పనికి వస్తాయి. అందువల్ల ఆర్బీఐ వీటిని వదులుకోదు. కానీ ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల సంవత్సరంలో తన ప్రాధాన్యాలకు అనుగుణంగా ఆర్బీఐ నిలువలను, ఎల్ఐసీ వంటి సం స్థల నగదును ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అసాధారణంగా ఉంటున్నదనే విమర్శలు ఈ మధ్య బలంగా వినబడుతున్నాయి. ఉదాహరణకు గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ (జీఎస్‌పీసీ) వివాదాన్ని ఉదాహరణగా చెబుతున్నారు. రెండు వేల కోట్ల రూపాయల మేర బ్యాంకు బకాయిలు ఉన్న కంపెనీలు, 180 రోజుల్లో చెల్లింపులు జరుపనట్టయితే, దివాలా తీసినట్టుగా ప్రకటించాలని ఆర్బీ గత ఫిబ్రవరిలో సర్క్యులర్ జారీ చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం స్వయంగా ఆర్బీఐ సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తూ న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేయడం విమర్శలకు దారితీసింది. డెబ్బయి ఏండ్లలో కేంద్రం ఏనా డూ ఆర్బీఐకి వ్యతిరేకంగా కోర్టుకెక్కలేదు. జీఎస్‌పీసీ దివాలా తీసినట్టయితే తన ప్రతిష్ఠకు భం గం కలుగుతుందని భావించి, ప్రధాని మోదీ ఆర్బీఐ సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తున్నారనే స్థాయిలో ఆరోపణలు వస్తున్నాయి. వడ్డీ రేటు విధానం, పేమెంట్ రెగ్యులేటరీ బోర్డును ఆర్బీఐ పరిధి నుంచి తప్పించాలని అనుకోవడం, మొండి బకాయిల ప్రక్షాళన మొదలైన పలు అంశాల్లో ప్రభుత్వానికి, ఆర్బీఐకి విభేదాలున్నాయి. ప్రధాని మోదీ వ్యవహారసరళి ఈ సందర్భంగా చర్చానీయాంశం అవుతున్నది. ఆయన అధికారానికి వచ్చినప్పటి నుంచి అంతర్జాతీయ ప్రఖ్యాతి ఉన్న ఆర్థికవేత్తలు ఎందుకు దూరం జరుగుతున్నారనే ప్రశ్న తలెత్తుతున్నది. నోబెల్ బహుమతి గ్రహీత అయిన అమర్త్యసేన్ నలంద విశ్వవిద్యాలయం చాన్సలర్‌గా రెండవ పర్యాయం కొనసాగడానికి నిరాకరించారు. ప్రముఖ ఆర్థికవేత్త రఘురామ్ రాజన్ కూడా ఆర్బీఐ గవర్నర్‌గా రెండవ పర్యాయం కొనసాగడానికి ఇష్టపడలేదు. నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అరవింద్ పనగారియా కూడా అర్ధంతరంగా వెళ్లిపోయారు. ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణ్యం కూడా కొనసాగడానికి ఇష్టపడలేదు. ఇప్పు డు ఉర్జిత్ పటేల్‌కు అంపశయ్యపై పడుకున్నట్టుగా ఉన్నది. రిజర్వు బ్యాంక్ గవర్నర్ పూర్తి స్వతంత్రత కోరుకుంటున్నట్టుగా కొందరు చిత్రీకరిస్తున్నారు. ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ బిబేక్ దేబ్రాయ్ వ్యాఖ్యలు కూడా ఇదేవిధంగా ఉన్నాయి. ఆర్బీఐ పూర్తి స్వతంత్ర సంస్థ కాదు. ఏ కేంద్రీయ బ్యాంక్ కూడా పూర్తి స్వతంత్రమైనది కాదు.

## ఆస్ట్రేలియా ఖండంలో తెలుగు రెపరెపలు

- విదేశీ గడ్డపై తెలుగువారి సమైక్య గళం - ఆంధ్రప్రదేశ్‌లోనే తెలుగు అన్యాయం - యార్లగడ్డ
- ముగిసిన ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు



న్యూఢిల్లీ : భారత దేశంలో కంటే తెలుగు వారు విదేశీ గడ్డపై తమ భాషా సంస్కృతులను నిలబెడుతున్నాయని ఆస్ట్రేలియాలో జరిగిన 6వ ప్రపంచ తెలుగుసాహితీసదస్సు స్పష్టం చేసింది. ఆమెరికాలోని వంగూరి ఫౌండేషన్, విశాఖలోని లోక్ నాయక్ ఫౌండేషన్ , ఆస్ట్రేలియా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 3, 4 తేదీల్లో మెల్ బోర్న్ లో జరిగిన ఈ సాహితీ సదస్సులో దేశ విదేశాలనుంచి హాజరైన ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై రెండు రోజుల పాటు పలు సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేశారు. పరాయిగడ్డపై తెలుగు భాషను, సంస్కతిని అద్భుతంగా కాపాడతుంటే మాతృభూమిలో తెలుగు భాష పరిస్థితిని తలుచుకుని తనకు దుఃఖం కలుగుతోందని కేంద్రీయ హిందీ సమితి సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అన్నారు. ఆఎంధ్రప్రదేశ్ లో ఎన్నికైన ప్రభుత్వం నాలుగున్నరేళ్లు దాటినా భాషా పరిరక్షణకు ఎన్నికలముందు, ఆతర్వాత ప్రకటించిన వాగ్దానాలను నెరవేర్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చే శారు. కనీసం అంగన్ వాడీ స్కూళ్లలో కూడా తెలుగు ను నిషేధించాలని ఆయన అన్నారు. తెలుగు భాషా సంస్కృతులు అభివృద్ధి చెందాలంటే ఇంట్లోనే కాక పాఠశాలల్లో తెలుగుబోధన తప్పని సరి ఆయన అన్నారు. కాగా తెలుగు రాష్ట్రంలోనే కాక అనేక రాష్ట్రాల్లో

పాఠశాలల్లో మాతృభాషలో విద్యాబోధన సాగడం లేదని, పలు మాతృభాషలు సంక్షోభంలో ఉన్నాయని కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యం లేనిదే జర్నలిజం లేదని, ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి అప్పరుసు కృష్ణారావు అన్నారు. వీరేశలింగం, గిడుగు, గురజాడ త్రిమూర్తులుగా భాషను వ్యవహారికంగామార్చేందుకు పోరాడితే తెలుగు భాషలో

విప్లవాత్మక మార్పులు తెచ్చింది తాపీ ధర్మారావు, నార్లవేంకటేశ్వరావు అన్నారు. ప్రశ్నించడమే సాహిత్యం, జర్నలిజం రెండింటి లక్ష్యాలని, ఆంధ్రజ్యోతి దినపత్రిక ఈ విషయంలో ప్రజలపక్షాన నిలిచిందని ఆయన చెప్పారు. తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఎస్వీ సత్యనారాయణ కేసిఆర్ ప్రభుత్వంలో తెలుగులో తప్పనిసరిగా బోధన జరుగుతున్న తీరును వివరించార కాగా ఆస్ట్రేలియా లో తొలి తెలుగువాడె%న డా దూర్వాసుల మూర్తికి యార్లగడ్డ లక్షీ ప్రసాద్, వంగూరి

చిట్టెంరాజు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేశారు.ఫ్రెంచి ప్రొఫెసర్ డేనియల్ నెజెల్స్,

రచయితలు శాయి రాచకొండ, పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, ఆకెళ్ల రాఘవేంద్ర, రామా చంద్రమౌళి, తెలంగాణ యూనివర్సిటీ తెలుగు సాహిత్య విభాగం అధిపతి త్రివేణి, బాబుగోగినెని, ప్రభల జానకి, వడ్డేపల్లి కృష్ణ, వల్లూరి పల్లి శాంతి ప్రభ, రాపర్తి శ్రీను, జ్యోతి వల్లబోజు, విజయ

మాధవి, శారద మురళి, ఊటుకూరి సత్యనారాయణ మొదలైన అనేక మంది రచయితలు సదస్సులో పాల్గొన్నారు. ఆస్ట్రేలియా తెలుగు సంఎఘం అధ్యక్షుడు శ్రీని కట్టా ఆధ్వర్యంలో రూపొందించి ఆస్ట్రేలియా రచయితలు రచించిన పుస్తకాలను ఈ సందర్భంగ ఆఆవిష్కరించారు. అమెరికా, న్యూజిలాండ్, మలేషియా, మారిషస్, సింగపూర్, ఫ్రాన్స్, భారత దేశం తదితర దేశాల

ప్రతినిధులు సభకు హాజరయ్యారు. ఆస్ట్రేలియాలో స్థానిక తెలుగు వారు పల్లెజీవితం, తెలుగు సంస్కృతిపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మలేషియా బాలబాలికలు నిర్వహిచిన జానపద కళారూపాలు ఈ సదస్సుకు వచ్చిన ప్రతినిధులను అలరించాయి. ఆస్ట్రేలియా, మలేషియాలో తెలుగు పాఠశాలలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా సన్మానించారు.

## బాబువి దిగజారుడు రాజకీయాలు

### కాంగీతో పొత్తు వ్యర్థమే



భీమునిపట్నం : రావాలిజగన్ కావాలిజగన్ కార్యక్రమం భీమిలి రూరల్ కె. నగరపాలెం లో మండల అధ్యక్షుడు బోని బంగారునాయుడు ఆధ్వర్యంలో వాసుపల్లి నల్లబాబు, దూడ అచ్చారావు మరుపల్లి సురేష్, నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పాల్గొని మాట్లాడారు... రానున్న భవిష్యత్ లో జగనన్న ముఖ్యమంత్రి ని చేయాలని కోరారు..తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అవినీతి, కుట్రలను , తిప్పి కొట్టాలని రానున్న ఎలక్షన్స్ లో తెలుగుదేశం ప్రభుత్వం కి బుద్ధి చెప్పాలని కోరారు...

మొన్నటి వరకు సోనియాగాంధీ ఇటలీ దెయ్యమని ,ఇంకా అనేక రకాలుగా తిడుతూ రాష్ట్రాన్ని విడగొట్టి న కాంగ్రెస్ పార్టీ తో చేతులు కలిపారు అంటే అధికారం కోసం ఎంత నీచమైన రాజకీయాలు చెయ్యడానికి చంద్రబాబు నాయుడు దిగజారుతారన్నరు.

జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు తో మన సమస్యలు తీరుతాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో నగర మహిళ అధ్యక్షురాలు గరికిన గౌరీ , దాట్ల.పెద్దబాబు , అక్కర మాని వెంకటరావు ,మద్దిల వెంకట రమణ, ఎరుసు అప్పలకొండ, చినమాను పోతురాజు, నాగోతు అచ్చారావు, వొంద్రాసి సన్యాసిరావు, ఎస్.అప్పన్న, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ప్రహ్లాద యోగ ప్రకృతి చికిత్సాలయంలో మధుమేహంపై నివారణ ఉద్యమం

సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కృష్ణాపురం గోశాలలో నిర్వహింపబడుతున్న ప్రహ్లాద యోగ ప్రకృతి చికిత్సాలయంలో మధుమేహం నివారణకై ఉద్యమం చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు అందులోభాగంగా ఈ నెల 10 వ తారీఖునుండి 17 వ తారీఖు వరకు మధుమేహం నివారణకై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని ప్రతీ రోజు ఉదయం 6 గం లు నుండి 8 గం ల వరకు మరలా సాయంత్రం 4 గం ల నుండి 6 గం ల వరకు రెండు బ్యాచ్ లు నిర్వహిస్తున్నట్టు కనుక మధుమేహంతో బాధపడుతున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని మిగిలిన సందేహములకు 6302117889 నంబర్ కి సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

## జగన్‌పై హత్యాయత్నం కేసును అవహేళన చేస్తున్నారు

- చిత్తశుద్ధి ఉంటే ఆధారాలు బయటపెట్టండి
- స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థతో దర్యాప్తు నిర్వహించాలి
- విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ తైనాల విజయ్‌కుమార్



విశాఖ సిటీ : జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విశాఖ విమానాశ్రయంలోని విఐపి లాంజ్‌లో జరిగిన హత్యాయత్నం కేసును అధికార పార్టీకి చెందిన పలువురు అవహేళన చేస్తున్నారని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ తైనాల విజయ్‌కుమార్ తెలియజేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడిని థర్డ్ పార్టీతో సమగ్ర విచారణ చేయించాలని రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తుళ్లూరి శరత్ చంద్ర, రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాదవ్ చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షను స్థానిక జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రారంభించారు. ఈ నిరాహార దీక్షకు సంఘీభావంగా పాల్గొన్న తైనాల విజయకుమార్ మాట్లాడుతూ 'ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగితే సమగ్ర దర్యాప్తు చేయాల్సింది పోయి ఆ సంఘటనపై అవాకులు చవాకులు చేస్తూ అవహేళన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.

విశాఖ విమానాశ్రయంలో జరిగిన దాడి వెనుక ప్రభుత్వ పెద్దలు ఉన్నారనేది స్పష్టంగా ప్రతీ ఒక్కరికీ అర్థమౌతోంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిట్‌తో నిర్వహిస్తున్న దర్యాప్తును ఆధారాలతో బయపెట్టి ప్రజలకు వాస్తవాలను తెయజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థతో గాని, ప్రభుత్వ పోలీసులతో గాని చేపడుతున్న విచారణపై తమకు నమ్మకం లేదని, రాష్ట్రంలో అశాంతి నెలకొందని, శాంతిభద్రతల పరిరక్షణపై పట్టును కోల్పోయారని ఆయన ఎద్దేవా చేశారు.

తమ చేతకానితనాన్ని ప్రతిపక్షాలపై రుద్దేందుకు మూకుమ్మడిగా ప్రభుత్వ పెద్దలు దాడి చేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ సంఘీభావంలో పాల్గొన్న దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి మాట్లాడుతూ కేంద్ర సంరక్షణలో ఉన్న విమానాశ్రయంలోనే జగన్‌పై హత్యాయత్నం జరిగిందంటే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో దుండగులు ఎంతటి దారుణానికైనా తెగిస్తారని రమణమూర్తి తెలియజేశారు. సంఘటన జరిగిన ప్రదేశం తమ పరిధిలో లేదని, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.

సంఘటన జరిగిన వెంటనే సమగ్ర దర్యాప్తు నిర్వహించి నిందులెంతటివారైనా ఉపేక్షించకుండా శిక్షించవలసిన ప్రభుత్వం కేసును నీరుగార్చే విధంగా మాట్లాడడం ఆయన ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కొయ్య ప్రసాద రెడ్డి, జాన్ వెస్లే, గరికిన గౌరి, సనపల రవీంద్ర భరత్, రెయ్యి వెంకట రమణ మరియు వైకాపా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న నవరత్నాలతోనే నవోదయం

## ప్రజాపాలకులు ఉన్నారా? లేరా?

### 21వ వార్డులో రావాలి జగన్.. కావాలి జగన్..



విశాఖ సిటీ (దక్షిణం) : జననేత జగన్మోహన రెడ్డి ముఖ్యమంత్రిగా ఏపీలో అధికారం చేపడితే రానున్న రోజుల్లో ప్రతీ ఇంటిలోనూ నవరత్నాల పంట పండుతుందని విశాఖ దక్షిణ నియోజకవర్గ వైఎస్‌ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి పేర్కొన్నారు.

దక్షిణ నియోజకవర్గంలోని 21వ వార్డులో వార్డు అధ్యక్షుడు దశమంతుల మాణిక్యాలరావు ఆధ్వర్యంలో జగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమంలో భాగంగా గడప గడపకూ నవరత్నాలు కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ పీవీఆర్ వార్డులోని అంబేద్కర్ కల్యాణ మండపం, కోడిపందాల వీధి, రెల్లివీధి, 177, 178, 179 మరియు 180 బూత్ ఏరియాలలో ఇంటింటికీ వెళ్లి జగనన్న నవరత్నాలపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ స్ధానిక సమస్యలను రమణమూర్తికి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పీవీఆర్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో ఉన్న ప్రజా సమస్యలు వింటుంటే అసలు ప్రజాపాలకులు ఉన్నారా? లేరా? అనే సందేహం కలుగుతోందని వాపోయారు. మీ సమస్యలన్నీ పరిష్కరించాలంటే రానున్న రోజుల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా చేయాలని, ప్రజాసంక్షేమం అమలు, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని ఆయన అన్నారు. ప్రస్తుత పాలకులు అన్ని వర్గాల వారిని



మోసం చేస్తున్నారని, ప్రజలు ఇప్పటికైనా గుర్తెరిగి మోసగాళ్లకు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమానికి వస్తున్న స్పందన చూసి అధికారపక్షం వారికి గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయని పాలకులను ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో నగర మహిళాధ్యక్షురాలు గరికిన గౌరి, వార్డు మహిళా ప్రెసిడెంట్ బి. సీత, పీలా వెంకట లక్ష్మి, సోషల్ మీడియా ఆనంద్, ప్రసాద్, రమేష్, రాము, బుజ్జి, ఆది విష్ణు, సనపల రవీంద్ర భరత్, యాసిన్ బాబా, పొట్నూరు భాగ్యవతి, జె. నరేష్, రెల్లికుల సంక్షేమ సంఘం కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

DMK ITI (p)
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

### నాగవంశ కుల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విజనయగరం: ప్రతీ ఏడాది నాగవంశవిద్యార్థులకు ఇచ్చే ప్రోత్సాహక బహుమతులను ఈ ఏడాది కూడా ఇవ్వనున్నట్లు నాగవంశసంక్షేమసంఘం అధ్యక్షులు అవానపు విక్రమ్ తెలిపారు. జిల్లాలో గల నాగవంశ కుల విద్యార్థినీ, విద్యార్థులకు 2017-2018 సంవత్సరంలో పదవతరగతి ఇంటర్మీడియట్ లలో అత్యధికమార్కులతో ఉత్తీర్ణులయిన వారికి బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. అర్హత గల విద్యార్థులు వారి వారి మార్కు లిస్టల ను, పూర్తివివరాలను ఈనెల 20వతేదీలోగా విజయ నగరం సంఘం సభ్యులకు అందించాలని సూచించారు.

## రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని సుందరపు మోకాళ్లపై నిరసన



అచ్యుతాపురం: అచ్యుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని యలమంచిలి నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు సుందరపు విజయ్ కుమార్ డిమాండ్ చేసారు. సోమవారం నాలుగురోడ్ల కూడలిలో రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని మోకాళ్లపై నిరసన తెలియజేసారు. ప్రజా ప్రతి నిధులు, అధికారులు వెంటనే స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని లేకుంటే భవిష్యత్తులో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆయనతో పాటు నియోజకవర్గంలో జనసైనికులు పాల్గొన్నారు.

### పేదలకు చంద్రన్నభీమా వరం

పాచిపెంట: నిరుపేదలకు చంద్రన్నభీమా ఒక వరంగా ఉపయోగపడుతుందని పలువురు లబ్దిదారులు పేర్కొంటున్నారు. హరిజన వీధికి చెందిన వంతలకొండరావు(48) అనేవ్యక్తి సహజ మరణం పొందాడు. మృతుడి భార్య అప్పలకొండకు వెలుగు ద్వారాచంద్రన్నభీమా పథకం కింద రెండు లక్షల రూపాయలు వర్తింపజేస్తుందని భీమా మిత్ర సునీత తెలిపారు.

# అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

సబ్బవరం : అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి పేర్కొన్నారు. మండలంలోని అంతకాపల్లి గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకాపల్లి పంచాయితీలో సుమారు రెండుకోట్ల నిధులతో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేశారు. అంతకాపల్లిలో 90 లక్షలతో నిర్మించిన బీసీ హాస్టల్ భవనాల ప్రారంభోత్సవం, ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ, అంబేద్కర్ విగ్రహావిష్కరణ, పాఠశాల ప్రహరీగోడ, కళామందిరం, సీసీ రోడ్లు, స్మశా నం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ శాశ్వత పథకాలతో అభివృద్ధి జరిగినప్పుడు ఆర్థికాభివృద్ధి గణనీయంగా పెరుగు తుందన్నారు. ఎన్టీపీసీ వల్ల పరవాడ మండలంలో ఉపాధితో పాటు అభివృద్ధి జరిగి ఆ ప్రాంతంలో భూములు రేట్లు గణనీయంగా పెరిగాయన్నారు. సబ్బవరం మండలంలో నాలుగు యూని వర్శిటీలు ఒకేసారి మంజూరు కావడంతో ఇక్కడ కూడా అభివృద్ధి జరిగిం దన్నారు. అయితే అభివృద్ధిని చూసి కొంతమంది ఓర్వ లేకపోతు న్నారన్నారు. ఈ కార్యక్రమాలకు మండల తెలుగుదేశం అధ్యక్షుడు అధ్యక్షత వహించారు.

జెడ్పీటీసీ జి.సత్యన్నారాయణ, గండి దేముడు, గవర అప్పారావు, దొడ్డి ప్రకాష్, రొంగలి దేముడు, అక్కిరెడ్డి దుర్గి నాయుడు, మడ్డు సూర్యనారాయణ, పల్ల తాతారావు, కరణం రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ప్రగతిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం : సమాజ ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు అభినందనీయులని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు కొనయాడారు. దీపావళి పర్వదినం నేపథ్యంలో సోమవారం మంత్రి గంటాను వైజాగ్ జర్నలిస్ట్ల ఫోరం కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో జర్నలిస్టులు పాత్ర ప్రశంసనీయమన్నారు. జర్నలిస్టు లకు సంబంధించిన అన్ని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు త్రీబెడ్ హౌసింగ్ సంబంధించిన సమస్యలను పరిష్కరించే విధంగా కృషిచేస్తున్నా మన్నారు.పెండింగ్ అక్రిడేషన్లు, హెల్త్‌కార్డులు, ప్రమాద భీమా కార్డులు జారీచేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జర్నలిస్టులకు దీపావళి శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రతిఒక్కరు దీపావళి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదాలకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్, నానాజీ, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కోశాధికారి పి.ఎన్. మూర్తి, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంటాకు జ్ఞాపికను అందజేశారు.

# ప్రత్యేక హోదా కోసం... నిరసన ర్యాలీ

- కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు
- మోడీ పాలనలో ప్రజలకు కష్టాలు.. కన్నీళ్లు
- ఏపి అభివృద్ధిని తట్టుకోలేకే కుట్రలు
- ఎమ్మెల్యే వాసుపల్లి




విశాఖపట్నం: ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ నేతృత్వంలో విశాఖలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద నినాదాలు చేస్తూ.. ర్యాలీలో తెలుగు తమ్ముళ్లు కదం తొక్కారు. ఆశీలమెట్ట, ఆర్టీసీ కాంప్లెక్స్, రామాటాకీస్ తదితర ప్రాంతాల గుండా ర్యాలీ జరిగింది. విభజనలో ఏపికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఆదుకోవల్సిన కేంద్ర పెద్దలు కుట్రలు చేసి మరింత ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇంతటి దారుణ పరిస్థితుల్లోనూ సీఎం చంద్రబాబు ఏపీని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నారని కితాబునిచ్చారు. అంతర్జాతీయ ఖ్యాతి తీసుకువచ్చారని కొనియాడారు. అభివృద్ధిని అడ్డుకోవడం, పరిశ్రమలు రాకుండా చేయడం కోసం ఐటి దాడులు చేస్తూ పారిశ్రామికవేత్తలను భయపెడుతున్నారని ఆరోపించారు. పోలవరం పనులు అడ్డుకోవడానికే పోలవరం కాంట్రాక్టర్‌పై ఐటి దాడులు చేశారని దుయ్యబట్టారు. దేశ ప్రజల కోసం సీఎం చంద్రబాబు ఎంతటివారినైనా ఎదురిస్తారని స్పష్టం చేశారు. కేంద్రాన్ని ఎదిరించిన ఒకే ఒక్క ధీరుడు సీఎం చంద్రబాబు అని కొనియాడారు. మోడీ పాలనలో ప్రజలకు కష్టాలు, కన్నీళ్లే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ నుంచే మోదీ పతనం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. బీజేపీ నియంతృత్వ దోరణితో ప్రజలు విసిగిపోయారని స్పష్టం చేశారు.

# ఇగ్నో ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు



విశాఖపట్నం : భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉన్నత్ భారత్ అభియాన్ లో భాగంగా విశాఖపట్నం ఇగ్నో ప్రాంతీయకేంద్రం సబ్బవరం గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకోసం వివిధ పోటీలు నిర్వహించింది. ఉన్నత్ భారత్ అభియాన్‌లో భాగంగా సబ్బవరం గ్రామాన్ని దత్తత చేసుకున్న ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం, ఆ గ్రామంలోని విద్యార్థులలో సృజనాత్మకతని వెలికి తీసే విధంగా, విద్యార్థులని చైతన్యపరచే విధంగా వివిధ విద్యావిషయక పోటీలు నిర్వహించింది. సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకోసం వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకోసం చిత్రలేఖన, వక్తృత్వ పోటీలను నవంబరు 5వ తేదీన నిర్వహించారు. ఈ పోటీలు ప్రారంభిస్తూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న అనేక సృజనాత్మక ప్రతిభలను వెలికి తీసి, వాటిని ఆయా విద్యార్థులు సద్వినియోగ పరుచుకొని, తమ జీవితాలను తగినట్లుగా తీర్చిదిద్దుకోవడానికి ఈ పోటీలు సహకరి స్తాయని ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు అన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థులకోసం దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర అనే అంశంలో వ్యాసరచన పోటీ, నేటి యువతపై ప్రసార మాధ్యమాల ప్రభావం అనే అంశంపై వక్తృత్వ పోటీని కళాశాల ఆవరణలో నిర్వహించారు. అలాగే పచ్చని పాఠశాల-పరిశుభ్ర పాఠశాల అనే అంశంపై చిత్రలేఖన పోటీని, మానవ జీవితంలో చదువు దాని ప్రాముఖ్యత అనే అంశంపై వక్తృత్వ పోటీని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకోసం పాఠశాల ఆవరణలోనూ నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకి బహుమతులు ఈనెల 19వ తారీఖున ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో జరిగే ఇగ్నో వ్యవస్థాపక దినోత్సవంలో ప్రదానం చేస్తారని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. జి. ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు ఏ.ఎల్.పి. రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, జి.విజయప్రభ, అధ్యాపకులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.హెచ్. చిన్నమ్మాయి, ఉపాధ్యాయులు, ఇగ్నో ఉద్యోగులు పాల్గొన్నారు.

# అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి



నర్సీపట్నం: నాతవరం, రోలుగుంట, రావికమతం మండలాలకు చెందిన అటవీ భూమి సాగు రైతులు అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని సోమవారం భారీ ఎత్తున ర్యాలీ చేశారు. ఆర్డీవో కార్యాలయంవద్ద బైటాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ కన్వీనర్ పిఎస్.అజయ్‌కుమార్ మాట్లాడుతూ నాతవరం మండలం పెడిమికొండ అటవీ బంజరు భూమిని 358 కుటుంబాలు సాగు చేస్తున్నాయన్నారు. అందులో 252 కుటుంబాలు దళిత, ఆదివాసీలకు చెందినవి మిగిలినవి వెనుకబడిన వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబాలన్నారు. 2008లో నాతవరం గ్రామం అటవీ హక్కుల కమిటీ(ఎఫ్ఆర్‌సి) వేసినా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం రెండు పట్టాలు ఇచ్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. గత నాలుగేళ్లలో స్థానిక మంత్రి అయ్యన్నపాత్రుడు కూడా చట్టం అమలుకు ఎలాంటి ఆసక్తి చూపలేదని అన్నారు. అటవీ హక్కుల చట్టంఅమలుపై సబ్ డివిజన్ స్థాయి ప్రతీ మూడు నెలలకు ఒక సారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖలు ఆదేశాలు ఇచ్చినా నర్సీపట్నం డివిజన్‌లో అటువంటి సమీక్ష సమావేశాలు జరగటం లేదని అన్నారు. రిజర్వు ఫారెస్ట్‌ను ఆనుకొని మైనింగ్ అనుమతులు ఇస్తు ఉంటే నోరుమెదపని నర్సీపట్నం డివిజన్ ఫారెస్టు అధికారులు సాగులో ఉన్న రైతులను బెదిరిస్తున్నారన్నారు. ఈ బెదిరింపులకు స్వస్తి పలకాలని అన్నారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రాజు, సింహాచలం, జనార్దన్, సాగు రైతులు పాల్గొన్నారు.

## అక్రమాలను కప్పి పుచ్చుకోవడానికే మైనింగ్ శాఖ నుంచి నిధులు



అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పీలా గోవిందు పాల్పడిన అక్రమ మైనింగ్ వ్యవహారాలను కప్పి పుచ్చుకోవడానికే అదే మైనింగ్ శాఖ నుంచి నిధులు మంజూరు చేయించారని జనసేన పార్టీ నియోజకవర్గ నాయ కులు కొణతాల సీతారాం సోమవారం ఒక ప్రకట నలో ఆరోపించారు. మైనింగ్ శాఖ నియోజక వర్గానికి ఇచ్చింది 9 కోట్ల రూపాయలు కాగా ఇక్కడ ఎమ్మెల్యే బినామీలు దాదాపు 100 కోట్ల రూపాయల వరకు అక్రమ మైనింగ్ కు పాల్పడ్డారనే వదంతులు ఎప్పటి నుంచో ఉన్నాయన్నారు. ఎన్నికలు సమీ పిస్తున్న తరుణంలో మంత్రులను నియోజకవర్గానికి తీసుకొచ్చినంత మాత్రాన ప్రజలను మోసం చేయాలనుకుంటే అది జరగని పని అన్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత పూర్తయిన హుదూద్ ఇళ్లను ప్రారంభించడానికి వచ్చిన మంత్రిని శంకరం హౌసింగ్ ప్రాజెక్టు వద్దకు తీసుకెళ్లకపోవడం దేనికి సంకేతమో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే నియోజకవర్గంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపిస్తామని ఈ సందర్భంగా సీతారాం హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తెదేపా ధ్యేయం



విజయనగరం : ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 22, 23 వార్డుల్లో వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 22వ వార్డులో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ అన్ని వర్గాలకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి ఎన్నో సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలను తెలియజేస్తూ ఇంకా ఏమైనా సమస్యలు వుంటే వాటిని తెలుసుకుని పరిష్కరించేందుకు వార్డు వార్డుదర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ నాలుగేళ్లలోనే 98 శాతం మేనిఫెస్టో హామీలను అమలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా మున్ముందు జరగాలంటే రానున్న ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి చారిత్రక అవసరమన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి వుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ కరణం విజయలక్ష్మి, 23వ వార్డు కౌన్సిలర్ మేకా అనంతలక్ష్మి, తెలుగుయువత అధ్యక్షుడు కర్రోతు వెంకట నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎన్.ఎం.రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.ఎం.భాషా, పట్టణపార్టీ ఉపాధ్యక్షుడు తోలాపి మోహనరావు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండువ ప్రకాష్, మేకా కాశీవిశ్వేశ్వరుడు, కరణం సూర్యతేజ, కుటుంబరావు, కృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం (ప్రజావాణి 296 దరఖాస్తులు)



విశాఖపట్నం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. సోమవారం మీ కోసం కార్యక్రమానికి 296 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.సృజన, చంద్రశేఖరరెడ్డి, రమణమూర్తి, పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్‌కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల మంజూరు, ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబం ధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా 11 ఫోన్‌కాల్స్ వచ్చాయి. జాయింట్ కలెక్టర్ జి.సృజన ఫోన్‌కాల్స్‌లో ఫిర్యాదుదారుల నుండి వినతులను స్వీకరించారు. తద్వారా సమస్యల పరిష్కార నిమిత్తం సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం

## మంత్రి మల్లాడి



యానాం: నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలుఅందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాని పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి క్రిష్ణారావు అన్నారు. సోమవారం ఉదయం యుకెవి నగర్‌లో ఎల్‌విప్రసాద్ కంటి ఆసుపత్రి ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓల్డేజ్ హెూం ఏర్పాటుచేసి 20 సంవత్సరాలు పూర్తికావస్తున్న నేపధ్యంలో ప్రజలకు అన్ని ప్రాంతాలలోను వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి యాజమాన్యాన్ని సంప్రదించి 100 రోజులపాటు యానాంలో కంటిలోపాలను పరిక్షించి, ఉచితంగా మందులు, కంటిఅద్దాలు అపరేషన్లు అందివ్వనున్నామన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ప్రస్తుత తరుణంలో ప్రతిఒక్కరూ టివీలకు పరిమితమైపోయి కళ్ళకు విశ్రాంతి ఇవ్వకపోవడంవలన అనేక కంటి జబ్బులు ప్రభలుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకు రావాలని ఈ శిబిరం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు నిర్వహించుకోవా లన్నారు. ఈ శిబిరంలో వందలాదిమంది వైద్య బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వ రరావు, ప్రభుత్వ ఆసుపత్రి డిడి. ఎంవివిఎస్ ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ జి .గౌరీసరోజ, ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు తదితరలు పాల్గొన్నారు.

# దేశం కోసం.. ప్రజల కోసం ఎంతటివారినైనా ఎదిరిస్తాం

## ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: ఏపీకి ప్రత్యేకహెూదా ఇవ్వాలని, విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్‌చేస్తు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ నేతృత్వంలో విశాఖలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.

విభజనలో ఏపికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తంచేశారు. ప్రత్యేకహెూదా, విభజన హామీలు నెరవేర్చకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇంతటి దారుణ పరిస్థితుల్లోను సిఎం చంద్రబాబు ఏపీని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నారని కితాబుఇచ్చారు.

మోడి పాలనలో దేశాభివృద్ధి ఆగిపోయిందన్నారు. బిజెపీ నియంతృత్వ ధోరణితో ప్రజలు విసిగిపోయారని స్పష్టంచేశారు.

# రాష్ట్ర యువజన అధ్యక్షుడ్ని సన్మానిస్తున్న కొండా రాజీవ్ గాంధీ

విజయవాడ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం విజయవాడ లబ్బీపేటలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ విస్తృత స్థాయి సమావేశానికి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, యువజన విభాగం పరిశీలకులు హర్షవర్ధన్ రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ వింగ్ కోఆర్డినేటర్ మేడపాటి వెంకట్, యువజన విభాగ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు హరీష్ అతిథులుగా హాజరయ్యారు.ఈ విస్తృత స్థాయి సమావేశానికి విశాఖ నుండి యువజన విభాగ అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి జోబ్ దాస్ చిన్ని, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శులు కనకాల ఈశ్వరరావు, చెట్టి వినయ్, యువజన విభాగం నాయకులు చిప్పల చందు తదితరులు పాల్గొన్నారు.

# నక్కిన త్రినాధ్‌కు ఘనసత్కారం



అనకాపల్లి: పట్టణంలో గౌరీ సేవా సంఘం మళ్ల జగన్నాధం కళ్యాణమండపంలో జరిగిన లాఫింగ్ క్లబ్ హాస్య వల్లరి అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి హలోగురు ప్రేమకోసం చిత్రం దర్శకుడు ముఖ్య అతిథిగా నక్కిన త్రినాధరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కొణతాల జగన్నాధం నాయుడు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. త్రినాధరావు మాట్లాడుతూ అనకాపల్లి ప్రజలు అందించిన ఆదరణ మరువలేనిదన్నారు. నూకాంబికా అమ్మవారి ఆశీస్సులతో మరిన్ని చిత్రాలు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మూడు సినిమాలు రిలీజ్ అయ్యాయని, మరో మూడు సినిమాలు నిర్మిస్తున్నామన్నారు. ఇందులో ఒకటి హిరో వెంకటేష్‌తో చేస్తున్నాని చెప్పారు. ముందుగా కళాకారులు విజయబాబు, రాజుగోపీకృష్ణ, శివ రామకృష్ణ, రామానుజం, మూర్తి, శివజ్యోతి తదితరులు స్కిడ్స్ ప్రదర్శించారు. పలువురు గీతాలు ఆలపించారు.

అలాగే ఔత్సాయకులు వినిపించిన జోక్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. క్లబ్ అధ్యక్షులు మళ్ల సురేంద్ర పర్యవేక్షణలో అద్యాంతం ఈ హాస్యవల్లరి అందరిని ఆలరిం చింది. ఈ కార్యక్రమంలో డివి కృష్ణారావు, ఎఫ్ ఎం బాబాయ్ ముప్పన సుబ్రమణ్యం, బుద్ధ సత్యనారాయణ, వినకోట బుచ్చిరాజు, భువన్ తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

కాజులూరు: దీపావళి సందర్భంగా మండలంలో బాణసంచా వ్యాపారం చేయదలచిన వారు ఆర్డీఓ నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని తహసిల్దార్ ఎస్ పోతురాజు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణసంచా విక్రయించినా, పరిమితికి మించి సరుకు నిల్వలు ఉంచినా కకఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాణసంచా విక్రయాలు సమయంలోను ఉన్నతాధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎక్కడైనా వ్యాపారులు అనధికారికంగా బాణసంచా నిల్వలు ఉంచితే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## పిహెచ్‌సి సబ్ సెంటర్ ఏర్పాటుచేయాలి

కాజులూరు: పిహెచ్‌సి సబ్ సెంటర్‌ను బంధనపూడిలో ఏర్పాటుచేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, స్థానిక వైఎస్సార్, సిపి నాయుకులు, మోకన శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు మోకన అనవరం సోమవరం గ్రామంలో విలేఖరులతో మాట్లాడుతూ బందనపూడి మరియు శివారు గ్రామస్తులు సుమారు మూడువేల మంది ప్రజలు ఉన్నారన్నారు. ఇక్కడ పిహెచ్‌సి సబ్ సెంటర్, లేకపవడంతో సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆర్యావటం నుంచి ఎఎన్‌ఎం ఆరోగ్య సిబ్బందిటవ అప్పుడుప్పుడు వచ్చి వెళుతున్నారన్నారు. దీంతో అత్యవసర సమయాల్లో రోగులు, బాలింతలు, గర్భిణులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో పిహెచ్‌సి సబ్ సెంటరును ఏర్పాటుచేయాలని వారు గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## పెద్దాపురం ఆర్డివో కార్యాలయం వద్ద టిడిపి ధర్నా

పెద్దాపురం: కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రజలపై చూపుతున్న నిర్లక్ష్యానికి నిరసనగా పెద్దాపురం మునిసపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద టిడిపి ధర్నా నిర్వహించినది ప్రత్యేక హెూదా ఇవ్వకపోవడం, ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రానికి రావలసిన నిధులు రాకపోవడం, తిత్లి తుఫానుకి నిధులు ఇవ్వకపోవడంపై నిరసన తెలుపుపు పెద్దాపురం టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం సూపరింటెండెంట్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాలో చైర్మన్ రాజా సూరిబాబురాజు, వైస్ చైర్మన్ కురుపూరి రాజు, కమ్మిల సుబ్బారావు, మన్యం చంద్రరావు మునిసిపల్ కౌన్సిలర్లు, తాళాబత్తుల సాయి విజ్జపురాజశేఖరు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమిలి ఉత్సవాలు ఏర్పాట్లపై అధికారులతో సమావేశం

భీముని పట్టణము: భీమిలి నియోజకవర్గ ఇంచార్జీ విజయ్ బాబు సోమవారం భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో భీమిలి ఉత్సవాలు ఏర్పాట్లపై అధికారులతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ ఏర్పాట్లుకు స్థలపరిశీలన మరియు పర్యాటకుల సౌకర్యాలుపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు , టూరిజం శాఖ రీజనల్ డైరక్టర్, డిఎల్ డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడు , డీఈవో, భీమిలి జోనల్ కమీషనర్ దుర్గాప్రసాద్ , తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు, భీమిలి ఎంపీపీ యరబాల కృష్ణవేణి అనిల్ ప్రసాద్ , జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి , భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు , గాడు అప్పలనాయుడు , పద్మనాభం జడ్పీటీసీ దామోదర రావు , 6వ వార్డు ప్రెసిడెంట్ గోపి , చినగోపి మరియు స్థానిక నాయకులు గిడుతూరి శ్రీ నివాసరావు లు పాల్గొన్నారు.

## బాణసంచా విక్రయ విషయంలో పర్మిషన్ తప్పనిసరి

చోడవరం: మండలంలోని స్థానిక సర్కిల్‌ఇన్సపెక్టర్ ఎం .శ్రీనివాసరావు దీపావళి పండగనుద్దేశించి మాట్లాడుతూ దీపావళి బాణసంచా విషయంలో ఎవరైనా పర్మిషన్ లేకుండా మందుగుండు సామాగ్రి అమ్మినచో వారిపై తగుచర్యలు తీసుకుంటామని చీడికాడలో మూడు కేసులు పట్టుకున్నామని.

మాడుగులలో రెండుకేసులు బుచ్చియ్య పేటలో నాలుగుకేసులు పట్టుకున్నామని చోడవరంలలో ఇరవై ఒకటి షాపులకు మాత్రమే పర్మిషన్ ఇచ్చామంటూ అదనంగా ఎవరైనా పర్మిట్ లేకుండా అమ్మినచో తగు చర్యలు తీసుకుంటామన్నారు.

బాణసంచా కాల్చేటపుడు పెద్దలు పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంటూ రోడ్లపై వెళ్ళేవాహ నాలకు అంతరాయం కలగకుండా కాల్చాలంటూ లేనిచో ప్రమాదాలకూ గురిఅయ్యే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక సి ఐ ఎం శ్రీనివాస రావుగారు తెలిపారు.

### రోలుగుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

రోలుగుంట : రోలుగుంట మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని మండలంలోని రైతులు, రైతు కూలీలు కలిసి సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి తహశీల్దార్ జాన్సన్‌కు వినతి పత్రం అందించారు. ఈ ఏడాది మండల వ్యాప్తంగా మెట్టు, పల్లం ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల భూములు బీటలు వారి వరి చేలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.మండలంలోని సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదు కావడంతో రైతులు వేల రూపాయల పెట్టుబడులు పెట్టి వేసిన పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు మడ్డు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొట్టె సంజీవరావు, మడ్డు రమణ, మద్దాల కాశీ తదితరులు పాల్గొన్నారు.

# నాయకులతో మంత్రి మల్లాడి సమావేశం



యానాం: ఓల్డేజ్ హెూం వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలంటూ నాయుకులతో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ అలనాపాలనా లేని వృద్ధులకు అనాధ చిన్నారులను ఆదుకోనేందుకు ఓల్డేజ్ హెూం ఏర్పాటుచేయాలన్న లక్ష్యంతో ఎన్నో కష్టాలు ఎదుర్కొని దీనిని స్థాపించడం జరిగిందన్నారు. దీనికి దాతల సహాయంవలనే సాధ్యం అయ్యిందన్నారు. అనేక ప్రాంతాలలో దాతల సహకారం కోరంగా అందరూ సహకరించారన్నారు. ఓల్డేజ్ హెూం ద్వారా సుమారు 23 రకాల సేవలను అందించడం జరుగుతుందన్నారు. అనునిత్యం ఓల్డేజ్ హెూం అభివృద్ధికి దాతల సహకారం తీసుకుంటున్నామన్నారు. అలాగే యానాంలోని పరిసరాల పరిశుభ్రత పారిశుధ్యం మెరుగుకు స్వచ్ఛ భారత కార్యక్రమాన్ని 24 సంవత్సరాల క్రితమే చేపట్టడం జరిగిందన్నారు. వివిధ ప్రమాదాలలో గాయాలు పాలైనవారికి యానాం బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తాన్ని అందించడం జరుగుతుందన్నారు. కంటిచూపులేనివారికి ఐ బ్యాంకు ద్వారా కంటి చూపు కల్గిస్తున్నామన్నారు. ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనికి సహకరించిన ప్రతిఒక్కరికీ తాను జన్మంతా రుణపడి ఉంటానన్నారు.

నవంబర్ 14న జరగనున్న ఓల్డేజ్ హెూం వార్షికోత్సవాన్ని స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబీబుల్లా, కాంపుగంటి సూర్య నారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావు, దేవస్థాన కమిటీ చైర్మన్ కె. ఉమాశంకర్, వందలాదిమంది నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవున్ని దర్శించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరియు నాదేండ్ల.మనోహర్ శ్రీ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ కు ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో ఎమ్.జితేంద్ర, పిఆర్వో తులా.రాముడు వేద పండితులతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులు అందజేశారు. అనంతరం ఈవో ఎమ్.జితేంద్ర, పిఆర్వో తులా.రాముడు స్వామివారి ప్రసాదమును, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హరేకృష్ణ మూవ్ మెంట్: దీపోత్సవము-2019 (దామోదరమాసం)

విజయవాడ : దామోదరమాసం 13 వ రోజు శ్రీ శ్రీ నిటాయి గౌరంగ మందిరములో దీపోత్సవం కార్యక్రమములో మహిళలు, స్టూడెంట్స్ అధిక సంఖ్యలో పాలుగున్నారు. శ్రీ శ్రీ నిటాయి గౌరంగ విగ్రహాలను పుష్పములతో ప్రతేకంగా అలంకరిం చడం జరిగింది . తులసి మాల పూజతో ప్రారంభిచడం జరిగింది కార్తీక మాసములో శ్రీకృష్ణభగవానుని

వైదిక చంద్ర మానములో కార్తీక మాసము అత్యంత పవిత్రమైనది. సాధారణంగా ఆంగ్లకాలమాన ప్రకారం అక్టోబర్ లేదా నవంబర్ మాసాలలో కార్తీక మాసం వసుంది. శ్రీ కృష్ణుడు ఈ విధంగా చెప్పెను అన్ని మొక్కలలో పవిత్ర తులసి మొక్క అంటే నాకు చాలా ప్రియమైనది. అన్ని నెలల్లో కార్తీక మాసము ప్రియమైనది, తీర్థ స్థలాల్లో ద్వారకా మిక్కిలి ప్రియమైనది, మరియు అన్ని రోజులలో ఏకాదశి మిక్కిలి ప్రియమైనది.

ఏవిధంగా అన్ని యుగాలలో సత్యయుగము ఉన్నతమైనదో, శాస్త్రాలన్నింట వేదాలు ఉత్తమమైనవో, నదులన్నింట గంగానది ఉత్తమమైనదో, అదేవిధంగా మాసాలన్నింటిలో కార్తీక మాసము ఉత్తమమైనది మరియు శ్రీ కృష్ణునికి ప్రీతికరమైనది.

# అంగరంగ వైభవంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు





రావులపాలెం : కలియుగ ప్రత్యక్షదైవం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజుల ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు ఒక్కోరోజు ఒక్కో వాహనంలో స్వామివార్ని అలంకరించి అంగరంగ వైభవంగా శాస్త్రోక్తముగా వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు ఖండవల్లి రాజేశ్వర వర ప్రసాద్ ఆచార్యులు బ్రహ్మత్వంలో శోభాయమానంగా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలలనుండి వచ్చిన భక్తులు స్వామి వార్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా విద్యుద్దీపకాంతులతో పూల అలంకరణలతో చూపరులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన దేవతా మూర్తుల విశేష వేషధారణలు చూపరులను కట్టిపడేసాయి. డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, కేరళ నృత్యాలు, కేరళ వాయిద్యాలు వేద మంత్రాల సాక్షిగా బ్రహ్మోత్సవాలు సందర్భముగా ఆలయం భక్తజన సంద్రోహమై ఆలయం కిక్కిరిసింది. సోమవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్లకు పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అత్యంత భక్తజన సందోహం నడుమ స్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా వేలాది మంది భక్తజనంతో పవిత్ర గోదావరి నదీ వద్దకు తీసుకువెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదపండితులు, ఆలయ అర్చకులు పవిత్ర గోదావరి నదిలో చక్రస్నాన మహెూత్సవం దేదీప్యమానంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు పాల్గొనగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి దర్శనం గావించారు. ఆలయంలో స్వామికి ప్రత్యేకంగా నిర్వహించిన సహస్రదీపాలంకరణ సేవ, చూర్ణోత్సవ మహెూత్సవాల్లో భక్తులు అశేషంగా పాల్గొని తన్మయుగ్దులైనారు. ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి స్వామి వార్కి శ్రీపుష్పోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నియూ ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, రెవిన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిరంతరం పర్యవేక్షణ చేసారు.

# శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విశాఖపట్నం: శ్రీ చైతన్య విద్యాసంస్థల ఛైర్‌పర్సన్, డా.బి.ఝాన్సీ లక్ష్మీభాయి జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని శ్రీ చైతన్య కాలేజీలు మరియు స్కూల్స్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడమైనది.

విశాఖపట్నం జోన్ నందు ఎన్‌టిఆర్ ట్రస్టు బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో సుమారుగా 246మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య కాలేజ్‌ల ఎజిఎం కె.వి.రమణ, శ్రీ చైతన్య స్కూల్స్, ఎజిఎం ఎమ్.వి.సురేష్ రక్తదానం చేసిన బోధన, బోధనేతర సిబ్బందిని అభినందించారు. వారు మాట్లాడుతూ సరైన సమయంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్న అనేక మందికి సహాయం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య కాలేజ్ మరియు స్కూల్స్‌లో వేలాదిమంది శ్రీ చైతన్య సిబ్బంది ఈ రక్తదాన శిబిరంలో పాల్గొంటున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలేజ్‌ల డీన్ శేషుబాబు, జోనల్ ప్రిన్సిపాల్ ఎం.మల్లిఖార్జునరావు మరియు ఇతర సిబ్బంది పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు.



# 14 వవార్డులో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం

అనకాపల్లి : పట్టణంలో డ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర పాల్గొని, మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ సభ్యత్వం ప్రతీ కార్యకర్త 2018-2020 కి రెండు సంవత్సరాలకి రెన్యువల్ చేయించుకోవాలని, సంక్షేమ పథకాలు అందుతున్న ప్రతీ ఒక్కలు తెలుగుదేశంపార్టీకి స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొణతాల రత్నకుమారి, 14 వ వార్డు అధ్యక్షులు గణపతి, కామిదేని ప్రసాద్, చిట్టిబాబు, రేబాక ఈశ్వరరావు, జొన్నాడ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## త్రాగునీటి సమస్య పై

# జనసేన పార్టీ నేత అలీవర్ రాయ్ వినతి పత్రం



భీమునిపట్నం : త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జివిఎంసి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు అలీవర్ రాయ్ మాట్లాడుతూ స్తాని నది ఇంత విస్తృతంగా ప్రవర్తిస్తున్నా భూగర్భ జలాలు తగ్గుతున్న దీనికి కారణం దివిస్ కంపెనీ వారు రోజుకి 500 కిలో లీటర్ల నీరు అంటే 5 లక్షల లిటర్లు తరలించడం వల్లే ఈ సమస్య, కాబట్టి దీనిపై త్వరలో జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామన్నారు. భీమిలిలో తాగునీటి సమస్య తక్షణమే పరిష్కరించని ఎడల పోరాటం ఉద్రిక్తంగా ఉంటుందన్నారు. భీమిలి నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పుడు రోజు విడిచి ఇస్తామనడం దారుణంగా ఉందనీ తెలిపారు. నీరు ఇచ్చిన కూడా ఆ నీటిలో పురుగులు, మురికి నీరు ఇస్తున్నారనీ వాపోయారు. అనంతరం త్రాగునీరు సక్రమంగా ఇవ్వాలని జోనల్ కమీషనర్ దుర్గా ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గోవింద్, ఈశ్వర్ రెడ్డి, శేఖర్, వినోద్, హరి మరియు స్థానికులు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు కందుకూరి

## - మీసాల గీత

విజయనగరం: తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు కందుకూరి అని విజయనగరం శాసనసభ్యురాలు, గీతా ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు మీసాల గీత అన్నారు. కందుకూరి వీరేశలింగంపంతులు శతవర్ధంతిని పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి, గీతా ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా కొత్తఅగ్రహారం శారదా విద్యాపీఠ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆంధ్ర సమాజాన్ని సంస్కరణల బాట పట్టించిన సంఘ సంస్కర్త, యుగకర్త, ఆధునికానికి ఆద్యుడు, ఆరాధ్యుడు అయిన కందుకూరి నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని అభివర్ణించారు. ప్రముఖ సాహితీవేత్త , మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ డివిజి శంకరరావు మాట్లాడుతూ ఆధునికాంధ్ర సమాజ పితామహుడు, నవతరానికి స్ఫూర్తి, దీప్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన కందుకూరిని ఆదర్శంగా తీసుకుని జీవితాలను మలుచుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి నవల, కథ సాహిత్యంలో విస్త ృతంగా కృషిచేస్తున్న 12 మందికి తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్‌తో కలసి మీసాల గీత, డాక్టర్ డివిజి శంకరరావు, జిల్లా భాషా సాంస్క ృతిక శాఖాధికారి పి ఎన్ వి లక్ష్మీనారాయణలు కందుకూరి స్మారక పురస్కారాలను ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ జక్కు రామకృష్ణ, సమితి సలహాదారు సుభద్రాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వి శ్రీనివాసరావు, శేఖర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలు వీరే :డాక్టర్ పివిబి సంజీవరావు, (రాజమండ్రి),యర్రాగులసుధాకరరావు,ఆముదాలవలస)

డాక్టర్ జక్కు రామకృష్ణ,(విజయనగరం),భమిడిపాటి గౌరీ శంకరావు, (శ్రీకాకుళం)సూరపు శాంతారామ్, (నరసన్నపేట), శ్రీచరణ్ మిత్ర, (విశాఖపట్నం),కాండ్రేగుల శ్రీనివాసరావు, (పెందుర్తి)కూన రంగనాయకులు, (అడపాక),చివుకుల శ్రీలక్ష్మి, (విజయనగరం),కె కె భాగ్యశ్రీ, (విజయనగరం)దూరి వెంకటరావు, (విజయనగరం),అయ్యగారి శ్రీనివాసరావు, (విజయనగరం),

# దివ్యాంగుల ప్రతిభ అపూర్వం

విశాఖపట్నం: దివ్యాంగులలో ఎంతో ప్రతిభ దాగి వుంటుందని ఇస్రో మాజీ శాస్త్రవేత్త పిఎస్.ప్రకాశరావు పేర్కొన్నారు. పెదవాల్తేరులో గల హిడెన్‌స్ప్రౌట్స్ మానసిక వికలాంగు పాఠశాలలో ఏర్పాటు చేసిన దీపావళి ప్రమిదల ఎగ్జిబిషన్‌ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు తయారు చేసిన ప్రమిదలు చూడముచ్చటగా వున్నాయని ప్రశంసించారు. పాఠశాల వ్యవస్థాపకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఏటా దీపావళికి ముందు ఇటువంటి ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. దీపావళిని అందరూ పర్యావరణహితంగా చేసుకోవా లన్నారు. దీపావళికి కేవలం మట్టి ప్రమిదలను మాత్రమే ఆయన కోరారు. రకరకాల రంగు రంగుల డిజైన్లలో వివిధ రకాల ప్రమిదలు తయారు చేశారని తెలిపారు.




# జాతీయ బీసీ సంఘం బులెటిన్ ఆవిష్కరణ

విశాఖపట్నం: జాతీయ బిసి సంఘం బులెటిన్‌ను అఖిల భారత వెనుకబడిన తరగతుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, జాతీయ బీసీ కమిషన్ పూర్వ అధ్యక్షులు జస్టిస్ వి.ఈశ్వరయ్య విజయవాడలోని ఐవి ప్యాలెస్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఐక్యతతో ముందుకు సాగి, రాజ్యాధికార సాధన దిశలో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు దేరంగుల ఉదయకిరణ్, ఏపీ బీసీ సంఘం రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కదిరి రాము, సంఘం ప్రతినిధులు ఓంకార్, సత్య నారాయణ, సలీం తదితరులు పాల్గొన్నారు.



# దొంగలు భీభత్సం టెలికాం ఉద్యోగి ఇంట్లో చోరీ

విజయనగరం: జిల్లాలో గరివిడి పట్టణంలో రామేశ్వర కాలనీలో దొంగలు భీభత్సం సృష్టించారు. టెలికాం సంస్థలో ఉద్యోగం చేస్తున్న డి.కూర్మారావు ఇంట్లో దొంగలు ఇంటితాళాలును విరగ్గొట్టి బంగారు ఆభరణాలు, నగదు దోచుకుపోయారు. ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గుర్తించిన దొంగలు ఇంటి గ్రిల్సు విరగ్గొట్టి తాళాలు బ్రద్దలుగొట్టి లోనికి ప్రవేశించి బీరువా తాళాలును అత్యంత చాకచక్యంగా విరగ్గొట్టి బీరువాలో ఉన్న తులాం బంగారు ఆభరణాలు, కిలోవెండి, 36వేలు రూపాయులు నగదును తస్కరించారు. కూర్మారావు తన కుమార్తెకు ఆరోగ్యం క్షీణించడంతో బిలాస్ పూర్ ఈ నెల రెండున వెళ్ళారు. ఈ విషయాన్ని గ్రహించిన చోరులు ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. సోమవారం ఉదయం ఇంటికి చేరుకున్న కూర్మారావు ఇంటితాళాలు తొలగించి ఉండటం చూసి పోలీసులు పిర్యాదుచేశారు.

గరివిడి ఇన్‌చార్జ్ ఎస్ఐ పి.పాపారావు కేసు దర్యాప్తుచేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పోలీసులుతో పాలు ఎస్ఐ పి.పాపారావు పరిశీలించారు. ఇదిలా ఉండగా పోలీసులు నిర్లక్ష్యం వల్లే ఈ చోరీ జరిగిందని రామేశ్వర కాలనీలో ప్రజలునుండి విమర్శలు వినిపిస్తున్నాయి.

రాత్రిపూట గస్తీ ముమ్మరం చేయకపోవడమే ఈ చోరీ జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న పద్మావతి

విజయనగరం: జిల్లాలో గరివిడి సామాజిక సేవచేస్తూ విద్యాభోదనలో విశేష కృషిచేసిన కుమరాం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గొర్లె పద్మావతికి రాష్ట్రస్థాయి సేవా పురష్కారం లభించింది. విశాఖపట్నంకి చెందిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఆర్గనైజేషన్ గురుదేవోభవ స్టేట్ అవార్డును అందించి ఆమె సేవల్ని కీర్తించారు. కాగా మధర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వారు గురుబ్రహ్మ స్టేట్ అవార్డును పద్మావతికి అందించి ఆమె సేవల్ని కొనియాడారు. వృత్తే దైవంగా భావించి అకుంఠిత దీక్షతో విద్యాభివృద్ధికి పద్మావతి చేసిన సేవలు చిరస్మరణీయం అని, సామాజిక సేవలో నిరంతరం పరితపిస్తూ ఉత్తమ సమ సమాజ స్తాపనకు పద్మావతి చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. వృత్తిని పృవృత్తిని పరిగణనలోకి తీసుకొని పద్మావతికి రెండు రాష్ట్రస్థాయి సంస్థలు అవార్డులు అందివ్వడం ఆమె సేవానిరతకి నిదర్శనం అని చెప్పకతప్పదు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఆర్గనైజేషన్ వ్యస్థాపక అద్యక్షులు సురేషకుమార్, మథర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వ్యవస్తాపక అద్యక్షులు కె.కృష్ణమూర్తులు విద్యాభోదన, సామాజిక సేవా అంశాలులో గొర్లె పద్మావతికి అవార్డులు అందించి శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. రెండు పతకాలుతో పాటు ప్రశంసాపత్రాలును కూడా అమెకి బహూకరించి అమె సేవలును కొనియాడారు. గతంలో పలు అవార్డులు రివార్డులు పొందిన పద్మావతికి స్వచ్ఛంద సేవా సంస్థలు ద్వారా రాష్ట్రస్థాయి అవార్డులు లభించడం అభినందనీయం అని పలువురు ప్రశంసించారు. పద్మావతికి అవార్డులు రావడం పట్ల గరివిడి ఎంఇఒపి.రామారావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, రాజకీయనాయుకులు అమెను ప్రశంసించారు.


# రాష్ట్ర స్థాయి పురష్కారం అందుకున్న పద్మావతి

విజయనగరం: జిల్లాలో గరివిడి సామాజిక సేవచేస్తూ విద్యాభోదనలో విశేష కృషిచేసిన కుమరాం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గొర్లె పద్మావతికి రాష్ట్రస్థాయి సేవా పురష్కారం లభించింది. విశాఖపట్నంకి చెందిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఆర్గనైజేషన్ గురుదేవోభవ స్టేట్ అవార్డును అందించి ఆమె సేవల్ని కీర్తించారు. కాగా మధర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వారు గురుబ్రహ్మ స్టేట్ అవార్డును పద్మావతికి అందించి ఆమె సేవల్ని కొనియాడారు. వృత్తే దైవంగా భావించి అకుంఠిత దీక్షతో విద్యాభివృద్ధికి పద్మావతి చేసిన సేవలు చిరస్మరణీయం అని, సామాజిక సేవలో నిరంతరం పరితపిస్తూ ఉత్తమ సమ సమాజ స్తాపనకు పద్మావతి చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. వృత్తిని పృవృత్తిని పరిగణనలోకి తీసుకొని పద్మావతికి రెండు రాష్ట్రస్థాయి సంస్థలు అవార్డులు అందివ్వడం ఆమె సేవానిరతకి నిదర్శనం అని చెప్పకతప్పదు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఆర్గనైజేషన్ వ్యస్థాపక అద్యక్షులు సురేషకుమార్, మథర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వ్యవస్తాపక అద్యక్షులు కె.కృష్ణమూర్తులు విద్యాభోదన, సామాజిక సేవా అంశాలులో గొర్లె పద్మావతికి అవార్డులు అందించి శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. రెండు పతకాలుతో పాటు ప్రశంసాపత్రాలును కూడా అమెకి బహూకరించి అమె సేవలును కొనియాడారు. గతంలో పలు అవార్డులు రివార్డులు పొందిన పద్మావతికి స్వచ్ఛంద సేవా సంస్థలు ద్వారా రాష్ట్రస్థాయి అవార్డులు లభించడం అభినందనీయం అని పలువురు ప్రశంసించారు. పద్మావతికి అవార్డులు రావడం పట్ల గరివిడి ఎంఇఒపి.రామారావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, రాజకీయనాయుకులు అమెను ప్రశంసించారు.


# నక్కిన త్రినాధ్‌కు ఘనసత్కారం

అనకాపల్లి .. పట్టణంలో గౌరీ సేవా సంఘం మళ్ల జగన్నాధం కళ్యాణమండపంలో జరిగిన లాఫింగ్ క్లబ్ హాస్య వల్లరి అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి హలోగురు ప్రేమకోసం చిత్రం దర్శకుడు ముఖ్య అతిథిగా నక్కిన త్రినాధరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కొణతాల జగన్నాధం నాయుడు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. త్రినాధరావు మాట్లాడుతూ అనకాపల్లి ప్రజలు అందించిన ఆదరణ మరువలేనిదన్నారు. నూకాంబికా అమ్మవారి ఆశీస్సులతో మరిన్ని చిత్రాలు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మూడు సినిమాలు రిలీజ్ అయ్యాయని, మరో మూడు సినిమాలు నిర్మిస్తున్నామన్నారు. ఇందులో ఒకటి హిరో వెంకటేష్‌తో చేస్తున్నాని చెప్పారు. ముందుగా కళాకారులు విజయబాబు, రాజుగోపీకృష్ణ, శివరామకృష్ణ, రామానుజం, మూర్తి, శివజ్యోతి తదితరులు స్కిడ్స్ ప్రదర్శించారు. పలువురు గీతాలు ఆలపించారు. అలాగే ఔత్సాయకులు వినిపించిన జోక్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. క్లబ్ అధ్యక్షులు మళ్ల సురేంద్ర పర్యవేక్షణలో అద్యాంతం ఈ హాస్యవల్లరి అందరిని ఆలరించింది. ఈ కార్యక్రమంలో డివి కృష్ణారావు, ఎఫ్ ఎం బాబాయ్ ముప్పన సుబ్రమణ్యం, బుద్ద సత్యనారాయణ, వినకోట బుచ్చిరాజు, భువన్ తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీల్లో యలమంచిలి క్రీడాకారులు ప్రతిభ

యలమంచిలి, జిల్లాస్థాయి తైక్వాండో పోటీల్లో యలమంచిలి క్రీడాకారులు 15 బంగారు పతకాలుసాధించారు. ఆదివారం విశాఖపట్నంలోని భారతీయ విద్యాభవన్స్ లోజరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో యలమంచిలికి చెందిన 27 మంది క్రీడాకారులు పతకాలుసాధించారు. వీరిలో ఎన్. మోహిత్, ఎస్. త్రిశాలి, దుర్గాంజలి, సుస్మితాపట్నాయక్, పి. భారతి, ఎల్. లక్ష్మిగాయత్రి, టి. అశోక్‌నాయుడు, యశ్వంత్‌వర్ధన్, రాజారత్నం, హాసిని, మహిమకుపూర్, పి. మోక్షిత, ఎం. రోహిణి, ఆర్. అనిల్‌కుమార్, ఎన్. శ్రీవృషాగ్ తదితర 15 మంది క్రీడాకారులు బంగారు పతకాలు సాధించగా 8 మంది రజితం, మరో నలుగురు కాంశ్యపతకాలు సాధించారు.

అత్యధిక బంగారు పతకాలు సాధించి యలమంచిలికి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను దక్కించుకున్న క్రీడాకారులను కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ, జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి. అచ్యుతరెడ్డి, ఎం. అచ్చింనాయుడు, సైంట్‌జూడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రిక్కీరీడ్‌తో పాటు పలువురు అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వం కుట్ర రాజకీయాలు వీడనాడాలి

## ఎమ్ఎల్ఎ పంచకర్ల



అచ్యుతాపురం: కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై కుట్ర రాజకీయాలు, కక్ష సాదింపు చర్యలకు పాల్పడుతుందని యలమంచిలి ఎమ్ఎల్ఎ పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని నిరసిస్తూ ఎమ్ఎల్ఎ పంచకర్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా వెళ్ళి నాలుగు రోడ్ల కూడలి వద్ద నిరసన ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్, వైస్ ఎమ్‌పిపి ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు, మాజీ సర్పంచ్ మేరుగు కొండమ్మ బాపు నాయుడు, టిడిపి నాయకులు కూండ్రపు వెంకునాయుడు, కూనిశెట్టి రమణ, వాసుపల్లి అప్పారావు, గూడేల కనకారావు, పుర్రే శ్రీనివాస యాదవ్‌తో పాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమదారాధనతో బుద్ధికుశలత

**ఘనంగా లక్షచండీయాగం, అతిరుద్రం విశేషంగా అభిషేకాలు, అర్చనలు**



పెందుర్తిః కలియుగంలో హనుమదారాధన, ఈశ్వరారాధన వలన బుద్ధికుశలత పెరిగి మనోధైర్యం ఏర్పడుతుందని షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి పేర్కొన్నారు. స్థానిక శారదాపీఠంలో ఘనంగా లక్షచండీయాగం, అతిరుద్రం గత నాలుగు రోజులుగా వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా మహాస్వామి భక్తులనుద్దేశించి అభిభాషించారు. నేటి యువత మంచి చదువుతో పాటు దైవసంకల్పం, బలం కలిగి హిందూ సాంప్రదాయాన్ని కలిగి ఉండాలని హితవు పలికారు. అందుకు హనుమదారాధన ద్వారా బుద్ధి కుశలత పెరిగి మనోధైర్యం, మనో నిబ్బరం కలిగి ఎలాంటి సమస్యలనుండైనా ఉపశమనాన్ని పొందగలుగుతారని ఇది శాస్త్ర ప్రమాణమని తెలియజేశారు. శివుని ఆరాధిస్తే సమస్త శుభములు చేకూరగలవని, అమంగళములు తొలగి మంగళము చేకూరుతుందని ఇందుకు అతిరుద్రం సహకరిస్తుందని శ్రీచరణులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా సుందరకాండ పారాయణలు, మన్యుసూక్తంతో విశేష అభిషేకాలు, అర్చనాదికాలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బరామిరెడ్డి మరియు కుటుంబ సభ్యులుతోపాటుగా ట్రస్టీలు డి. నరసింహారెడ్డి, ఎన్. సుబ్బారావు మరియు ఆర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



టెక్కలి నియోజకవర్గం కోటబోమ్మాళి మండలం కోటబోమ్మాళిలో తిత్లీ తుపాను నష్ట పరిహారం చెక్కులు పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు మరియు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు.

# పిల్లల భవిష్యత్తుకు పట్టభద్రుల ఓటు వజ్రాయుధమే!

**సైకాలజిస్టుల సంఘం జాతీయ అధ్యక్షుడు డా. హిప్నో కమలాకర్**



రాజమహేంద్రవరం : అనుక్షణం పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం పరితపించే తల్లి తండ్రులకు పట్టభద్రుల ఓటు వజ్రాయుధం వంటిదని, వెంటనే నమోదు చేయించుకోవాలని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ - ఇండియా జాతీయ అధ్యక్షుడు డా. హిప్నో కమలాకర్ అన్నారు. సోమవారం రాజమహేంద్ర వరం దానవాయి పేట లోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కార్యాలయం లో పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. పిల్లల చదువుకి అడ్మిషన్లు సంపాదించడం, ఫీజులు కట్టడం, ఉపాధి అవకాశాలు వెతుక్కోవడంలో తల్లిదండ్రుల కష్టాలు చెప్పనలవి కాదన్నారు. వాటన్నింటినీ చట్ట సభల్లో వినిపించేదీ, ప్రతిబింబించేది పట్టభద్రుల శాసనమండలి సభ్యుడు అనే విషయం ఇప్పటికైనా గుర్తించాలన్నారు. అందుకే ఆఖరి రోజైనా సంబంధిత కార్యాలయాల్లో కానీ, మీ సేవ, నెట్ సెంటర్ల లోగాని వెంటనే నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

డిగ్రీ చదువు పూర్తయ్యాక చిన్న చిన్న ఉద్యోగాలు, వృత్తులు, వ్యాపారాల్లో స్థిరపడిన వారు, గృహిణులు తాము పట్టభద్రుల ఓటు కలిగివున్నామన్న విషయమే మరిచి పోతున్నారన్నారు. పెళ్ళయి భార్యాభర్తలైనా, తల్లితండ్రులైనా, తాతయ్య, అమ్మమ్మ, నాయ నమ్మలైనా... ముసలివాళ్ళైనా ఓటు విషయం లో డిగ్రీ పట్టా విలువ తగ్గదన్న విషయం గుర్తించాలన్నారు. తమ కుటుంబ సామాజిక ఆర్థిక స్థితిగతుల గురించి రాజకీయాలకు అతీతంగా చట్ట సభల్లో పోరాడే వ్యక్తిని డిగ్రీ పట్టాతో వేసే ఓటుతో పంపవచ్చన్న విషయం ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. తాము జీవించి వున్నంత కాలం పిల్లలు, మనుమలు, మనుమరాల్ల ఉన్నత భవిష్యత్తుకు డిగ్రీ పట్టా ఉపయోగ పడుతుందన్న విషయం ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

**ఓటు నమోదు గడువును నవంబర్ 30 వరకు పొడిగించండి.**

పట్టభద్రుల ఓట్లు నమోదు గడువు నవంబర్ 30 వరకు పొడిగించాలని ఎన్నికల కమిషన్ కు డా. హిప్నో కమలాకర్ విజ్ఞప్తి చేశారు. పాత ఓట్లు జాబితా రద్దయిందన్న విషయం తెలియక అత్యధిక శాతం పట్టభద్రులు ఓటు నమోదు చేయించు కోలేదన్నారు. గ్రామీణ ప్రాంత పట్టభద్రుల కు సర్టిఫికెట్ నకలుపై గెజిటెడ్ అధికారుల ధృవీకరణ ఇబ్బంది గా మారిందన్నారు. అధికారులు ఉద్యోగ బాధ్యతల ఒత్తిడి మూలంగా పలుమార్లు అభ్యర్థులను తిప్పు తున్నారన్నారు. ఫలితంగా చాలామంది పట్టభద్రులు ఓటు నమోదు ప్రయత్నం విరమించుకుంటు న్నారన్నారు. అన్ని యూనివర్సిటీల సమాచారం ఆన్లైన్ లో వున్నందున సర్టిఫికెట్ నకలు పై గెజిటెడ్ అధికారుల ధృవీకరణ నిబంధన సడలించి, ఆబాధ్యత ఎన్నికల కమిషన్ చేబట్టాలని డిమాండ్ చేశారు.

# డిసెంబర్ 22 నుండి క్రెడాయ్ షో



విశాఖపట్నంః పేదల సొంతింటికల నెరవేర్చడమే తెలుగుదేశం ప్రధాన ఆశయంగా పని చేస్తోందని రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం తన నివాసంలో మంత్రి గంటా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డిసెంబర్ 22 నుండి 25 వరకు విశాఖలో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విశాఖ ఛాప్టర్ చాలా విజయవంతంగా పని చేస్తోందన్నారు. ప్రతీ సంవత్సరం ఈ ప్రాపర్టీ షో నిర్వహించడం చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు.

ప్రస్తుత ప్రభుత్వం బీదవారికి ఇళ్ల కట్టించి ఇచ్చేందుకు చాలా విశేషంగా కృషి చేస్తున్నదని, ఇందుకు బీదవారికి ఇళ్ల నిర్మించుకోవడానికి బ్యాంకు వారు ప్రోత్సహిస్తూ తగిన రుణాలు మంజూరు చేయవలసిందిగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# వైఎస్ జగన్‌కు బుల్లెట్ ప్రూఫ్ వెహికల్..

హైదరాబాద్: వైసీపీ అధినేత, ఏపీ ప్రధాన ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విశాఖ ఎయిర్‌పోర్టులో హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటన జరిగిన అనంతరం ఎయిర్‌పోర్టులో ప్రాథమిక చికిత్స చేయించుకున్న జగన్ నేరుగా హైదరాబాద్‌కు చేరుకున్నారు. గాయం మానడానికి కొద్దిరోజులు సమయం పడుందని.. విశ్రాంతి తీసుకోవాలన్న వైద్యుల సూచన మేరకు జగన్ తన పాదయాత్రను వాయిదా వేసుకున్నారు. అయితే ప్రస్తుతం.. హైదరాబాద్‌లో ఉంటున్న జగన్‌కు తెలంగాణ ప్రభుత్వం భారీ భద్రత కల్పించింది. వైఎస్ జగన్‌కు బుల్లెట్ ప్రూఫ్ వెహికల్ను ప్రభుత్వం కేటాయించింది. ఆయన ఇంటి వద్ద కూడా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

కాగా.. జగన్‌పై దాడిచేసిన నిందితుడు శ్రీనివాసరావును సిట్ అధికారులు విచారణ చేస్తున్నారు. మరోవైపు త్వరలోనే జగన్ తిరిగి పాదయాత్ర ప్రారంభించనున్నారు . ఇంతకు ముందులా కాకుండా జగన్ పాదయాత్రలో ఉన్న భద్రతను మరింత పెంచారు. ఇక నుంచి జగన్ పాదయాత్రలో రెండంచెల భద్రతను అధికారులు ఇవ్వనున్నారు.

# గీతం అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం





సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల ఫుట్ బాల్ పోటీలు సోమవారం జిమ్సర్ వైద్య కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. పోటీల ప్రారంభ కార్యక్రమానికి గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాద్‌రావు, ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామ కృష్ణ హజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరుల నుంచి హజరైన ఫుట్‌బాల్ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటున్నారని గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.శివరామకృష్ణారావు తెలిపారు.

**మొదటిరోజు ఫలితాలు**

సెమిఫైనల్స్(మొదటి): మొదటి సెమీ ఫైనల్స్ పోటీలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ జట్టుపై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 'ఎ' జట్టు 2-1 స్కోరుతో విజయం సాధించింది.

సెమీఫైనల్స్ (ద్వితీయ) రెండవ సెమీఫైనల్స్ పోటీలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ జట్టు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 'బి'జట్టు పై 2-0 స్కోరుతో ఘన విజయాన్ని నమోదు చేసింది.

మంగళవారం జరిగే ఫైనల్స్‌లో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ జట్టుతో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 'ఎ' జట్టు తలపడుతుందని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి తెలిపారు.

ఉమ్మడి హైకోర్టు విభజనపై

# సుప్రీం ఉత్తర్వులు

దిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ఉమ్మడి హైకోర్టు విభజనపై సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సర్వోన్నత న్యాయస్థానం సంతృప్తి వ్యక్తం చేసింది. హైకోర్టు తాత్కాలిక భవన నిర్మాణం డిసెంబర్ 15 నాటికి పూర్తవుతుందని ఏపీ ప్రభుత్వం చెప్పినట్లు కోర్టు తెలిపింది.

ఏపీ ప్రభుత్వ ప్రతి పాదనలపై హైకోర్టు న్యాయ మూర్తులు కూడా సంతృప్తి చెందారని, జనవరి 1న కొత్త రాజధానిలో హైకోర్టు ప్రారంభ మవుతుందని ఆశిస్తున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




# డిసెంబర్ చివరి నాటికి హైటెక్ సిటీకి మెట్రో

**మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి**

హైదరాబాద్: డిసెంబర్ చివరి నాటికి హైటెక్ సిటీ రూట్‌లో మెట్రో అందుబాటులోకి వస్తుందని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఈ రూట్‌లో మెట్రో అందుబాటులోకి వచ్చిన తర్వాత మెట్రో పాసులు జారీ చేస్తామన్నారు. అదేవిధంగా జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు మెట్రో వచ్చే ఏడాది అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మెట్రో రెండవ దశకు సంబంధించి డీపీఆర్‌ను ప్రభుత్వానికి అందజేశామన్నారు. సోమవారం ఇక్కడ మీడియాతో మాట్లాడిన ఎన్వీఎస్ రెడ్డి.. తాజాగా నాగపూర్‌లో జరిగిన 11వ అర్బన్ గ్రీన్ మొబిలిటీ సదస్సులో దేశంలోనే బెస్ట్ మెట్రో అవార్డు హైదరాబాద్ మెట్రోకు వచ్చిందన్నారు. ఇప్పటి వరకు హైదరాబాద్ మెట్రోకు 68 అవార్డులు వచ్చాయని తెలిపారు. ప్రతి రోజు మెట్రో రైలులో 1.80 లక్షల మంది ప్రయాణిస్తున్నారని చెప్పారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com